Follow: @ANNTELUGU
26-12-2024

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్
సంపుటి- 22 సంచిక- 25 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



జన్మదిన శుభాకాంక్షలు



EDITORIAL ఎడిటోరియల్

# ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం

ఆఫ్ఘనిస్థాన్ పై పాకిస్థాన్ ఇపుడు బాంబులతో విరుచుకుపడుతోంది. అఫ్ఘనిస్థాన్ లోని పాక్‌టీకా రాష్ట్రం బర్మాల్ జిల్లాలో ఈ బాంబు దాడులు చోటుచేసుకున్నాయి. పాకిస్థాన్ కి సరిహద్దును పంచుకుంటున్న ఈ ప్రాంతంలోని ఏడు గ్రామాలు బాంబు దాడులకు గురికాగా.. అందులోని లామాన్ గ్రామంలో ఎక్కువ మంది చనిపోయారు. ఈగ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు మరణించడంతో తీవ్ర విషాదం నెలకొంది. నివాసాల మధ్య బాంబు దాడులు జరగడంతో.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయారు. వాటిని తొలగిస్తే.. మరింత మంది మృతులు బయటపడే అవకాశాలున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. అర్ధరాత్రి వేళ పాకిస్థాన్ యుద్ధ విమానాలు అటుగా వచ్చినట్లు ఈ గ్రామస్థులు చెబుతున్నారు. పాకిస్థాన్ సైన్యమే బాంబు దాడులు చేసిందని ఆరోపిస్తున్నారు. బాంబు దాడుల్ని ఖండించిన తాలిబన్లు.. తమ దేశ సార్వభౌమత్వానికి, భద్రతకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని తేల్చి చెప్పింది. తమ దేశాన్ని కాపాడుకునే హక్కు, అధికారం తమకున్నాయన్న ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి త్వరలోనే దాడులకు కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు.



ఈ దాడుల్ని క్రూరమైన చర్యగా అభివర్ణించిన అఫ్ఘాన్ తాలిబన్లు.. ఇటువంటి ఏకపక్ష చర్యలతో సమస్యలకు పరిష్కారం కనుక్కోలేరంటూ పేర్కొంది. మరోవైపు పాకిస్థాన్ రక్షణ రంగ నిపుణులు దీనిపై స్పందించారు. ఇస్లామాబాద్‌కు చెందిన భద్రతా నిపుణుడు సయ్యద్ ముహమ్మద్ అలీ.. ఈ ఘటనపై మాట్లాడారు. వైమానిక దాడి పాకిస్థానీ తన సరిహద్దుల లోపల, బయట ఉగ్రవాద సంస్థకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలైనా తీసుకుంటుందన్నారు. అందుకోసం ఎలాంటి దాడులకైనా వెనకాడదని అన్నారు. పాకిస్తాన్ తాలిబాన్‌కు ఈ దాడులు స్పష్టమైన, గట్టి హెచ్చరిక అని వ్యాఖ్యానించారు. అయితే.. అఫ్ఘాన్ ప్రభుత్వం చెబుతున్నట్లు.. పౌర నివాసాలపై పాకిస్థాన్ దాడులు చేయలేదని, ఉగ్రవాద స్థావరాలను మాత్రమే దెబ్బతీసేలా దాడులు జరిగాయన్నారు. పౌరుల ప్రాణ, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా పాకిస్తాన్ తగిన జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. పాకిస్థాన్ జరిపిన ఈ దాడులు తెహ్రీకెతాలిబాన్ పాకిస్తాన్ (టీటీపీ) అనే గ్రూపు మిలిటెంట్లు లక్ష్యంగా జరిగినట్లు తెలుస్తోంది. ఆ గ్రూప్.. ఇస్లామిస్ట్ అతివాద గ్రూప్, ఇది పాక్ – అఫ్ఘాన్ బోర్డర్ నుంచి తీవ్రవాద కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ గ్రూప్ 2007లో బైతుల్లా మెహసూద్ అనే నాయకుడు ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం నూర్ వలీ మెహసూద్ నాయకత్వంలో పనిచేస్తోంది.

పాక్ లోని చాలా తాలిబన్ గ్రూపులు వీరితో కలిసి పని చేస్తున్నాయి. పాక్ సైన్యానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయడం, అక్కడ తీవ్రవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ గ్రూప్ ఆఫ్ఘన్ లోని తాలిబన్లకు మద్ధతు ఇస్తోంది. 20012021 మధ్య అమెరికాతో యుద్ధం సమయంలో తాలిబన్లకు అండగా నిలిచింది. ఈ కారణంగానే.. ఈ మిలిటెంట్ గ్రూప్ నకు తాలిబన్ల నుంచి గట్టి మద్ధతు లభిస్తోంది. ఈ గ్రూప్ నుంచి ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని గుర్తించిన పాకిస్థాన్.. దీన్ని అణిచివేసేందుకు ప్రయత్నించింది. 2021లో ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబాన్ స్వాధీనం చేసుకున్న సమయంలో.. టీటీపీ గ్రూప్ ను నిర్మూలించేందుకు ఆఫ్ఘన్ తాలిబాన్ నేతల్ని ఒప్పించే ప్రయత్నం చేసింది. కానీ.. ఆ ప్రయత్నం జరగకపోగా, వారిని రక్షించేందుకు పాక్, టీటీపీ మధ్య చర్చలకు తాలిబన్లు మధ్యవర్తిత్వం వహించారు.

ఈ చర్చల్లో భాగంగా.. పాకిస్థాన్ అదుపులో ఉన్న అనేక మంది టీటీపీ తీవ్రవాద ఖైదీలు విడుదలయ్యారు. పైగా.. ఇరుపక్షాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం సైతం కుదిరింది. తాలిబన్ల అండదండలు, పాకిస్థాన్ నుంచి ప్రమాదం తగ్గడంతో తెహ్రీకెతాలిబాన్ పాకిస్తాన్ (టీటీపీ) గ్రూప్ క్రమంగా బలపడుతూ వచ్చింది. సైద్దాంతిక భావజాలాన్ని కలిగిన అనేక చిన్నచిన్న గ్రూపులు.. ఈ టీటీపీ గ్రూప్ తో కలిసిపోవడంతో.. దీని కార్యకలాపాలు పెరిగిపోయాయి. దీంతో.. ఆఫ్ఘనిస్తాన్‌లోని అభయారణ్యాల నుంచి పాకిస్తాన్ భద్రతా దళాలపై టీటీపీ దాడులను ప్రారంభించింది. సరిహద్దుల్లోని ఆర్మీ పోస్టులపై వరుస దాడులు చేస్తూ.. పాకిస్థాన్ సైన్యానికి సవాళు విసురుతున్నారు. దీంతో.. ఈ గ్రూప్ కట్టడిపై ఆలోచన చేస్తున్న పాకిస్థాన్... పాక్ ఇంటిలిజెన్స్ అధికారుల పక్కా సమాచారం మేరకు ప్రస్తుత దాడులు చేసినట్లు చెబుతోంది. గతంలోనూ అనేక సార్లు ఈ గ్రూప్ కార్యకలాపాలపై దాడులు చేసిన పాక్ ఆర్మీ.. అఫ్ఘాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం మొదటిసారి. ప్రస్తుతం పాకిస్థాన్ లోని రాజకీయ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని.. అక్కడి ఆర్మీ, సైనిక స్థావరాలపై తెహ్రీకెతాలిబాన్ పాకిస్తాన్ (టీటీపీ) వరుస దాడులు చేస్తోంది. వీటికి ప్రతీకారంగా.. పాక్ ప్రస్తుతం వైమానిక దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. రెండు ఇస్లాం దేశాల మధ్య జరుగుతున్న వార్ ఆందోళన కలిగిస్తోంది.

# ములుగులో మరో అద్భుతం

**జలగులాంచా వాగు మధ్యలో ద్వీపం.. కనువిందు చేస్తున్న బ్లాక్ బెర్రీ ఐలాండ్.. టూరిస్టుల విజిట్‌కు బెస్ట్ ప్లేస్**







**ప్రకృతి అందాలంటే ఎవరైనా ఇష్టపడుతారు. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం, పక్షుల కిలకిల, ఇసుక తిన్నెలు, జంతువుల సందడి, మధురమైన శబ్ధం చేస్తూ పారే నదుల అందాన్ని చూడాలి.. అక్కడ కొద్దిసేపు సేద తీరాలన్న కోరిక ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఇలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి శుభవార్త చెప్పింది. ములుగు జిల్లాలో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. అడవుల అందాన్ని ప్రజలకు చూపించి కనువిందు చేయాలన్న ఉద్దేశంతో 'బ్లాక్ బెర్రీ ఐలాండ్' కు శ్రీకారం చుట్టింది. తాడ్వాయి - పస్ర మధ్య అటవీ ప్రాంతంలో ఎకోటూరిజం మరియు అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ ఐలాండ్ ను ఏర్పాటు చేసింది. జలగులాంచా వాగు మధ్యలో సుమారు ఐదు ఎకరాలలోని ప్రకృతి వనంలో ఈ ద్వీపాన్ని ఏర్పాటు చేసింది. రాత్రి సమయంలో అయితే ఈ ఐలాండ్ మెరిసే వెలుగులతో కనువిందు చేస్తుంది. - మహా**



### అందాలు తలుక్కుమనేలా..

పర్యాటకుల సందర్శన కోసం ఏర్పాటు చేసిన ఈ ఐలాండ్ లో ప్రత్యేక గుడారాలను ఏర్పాటు చేశారు. వాటి చుట్టూ వెదురు బొంగులను కూడా ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్ తరహా కోర్టులు, షటిల్ కోర్టులు, ఖోఖో, కబడ్డీతోపాటు పలు ఆటలు ఆడుకునేందుకు ప్రత్యేక ఆటా స్థలాలు, ముఖ్యంగా చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేశారు. వాగులో ఫిషింగ్ చేసుకునే సదుపాయం, ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం ఇష్టాం మేరకు భోజనం తయారు చేసి వడ్డించే రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. రకరకాల రుచులతో పర్యాటకులకు పరిచయం చేసేందుకు తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన ప్రత్యేక వంటకారులను అందుబాటులో ఉంచారు. ఈ రెస్టారెంట్ ను ఇసుక తిన్నెల నడుమ ఏర్పాటు చేశారు. పర్యాటకులు చుట్టూ పచ్చని చెట్ల అందాన్ని తిలకిస్తూ, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ పర్యాటకు వంటకాలను రుచి చూసేలా ఆ ఇసుక తిన్నెల్లో ఏర్పాట్లు చేశారు. రాత్రి సమయంలో ఆ రెస్టారెంట్ వద్ద ప్రత్యేక వెలుగులు విరజిమ్మేందుకు ప్రత్యేక లైట్లను అమర్చారు. రంగురంగులతో లైట్ల వెలుగుల మధ్య రెస్టారెంట్ వినూత్నంగా కనిపిస్తూ పర్యాటకులను తెగ ఆకర్శిస్తుంది. వీటితోపాటు సోలార్ విద్యుత్ సుదపాయం అందుబాటులో ఉంది. ఇక్కడికి వచ్చిన పర్యాటకులు ఇక్కడ బస చేసేలా ఏర్పాట్లు సైతం చేశారు. ప్రత్యేకమైన గూడారాలను ఏర్పాటు చేశారు. ఇద్దరు ఉండేలా 25 గుడారాలు, ముగ్గురు ఉండేలా 21 గుడారాలు, నలుగురు ఉండేలా 4 గుడారాలను ఏర్పాటు చేశారు. వాటి చుట్టూ వెదురు బొంగులతో కూడిన కంచెలను ఏర్పాటు చేశారు. ఇసుక తిన్నెల్లో ఆ గూడారాలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఆహ్లాద వాతావరణంలో వినోదాత్మకంగా ఉన్నాయి.

### చలిమంటల్లో సరదా ముచ్చట్లు

స్వచ్ఛమైన గాలి పీల్చుకుంటూ కుటుంబ సమేతంగా సరదాగా గడిపే వాతావరణం అందుబాటులో ఉంది. కుటుంబ సమేతంగా చలిమంటలు కాచుకుంటూ, సరదాగా కబుర్లు చెప్పుకునే విధంగా క్యాంప్ ఫైర్ ను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. మధ్యలో మంట, దాని చుట్టూ కూర్చుని మంట కాచుకునేలా క్యాంప్ ఫైర్ ను ఏర్పాటు చేశారు. వీటితోపాటు పర్యాటకులకు అడవినంతా చూపించాలనే ఉద్దేశంతో మంచెను సైతం ఏర్పాటు చేశారు. ఇది అదనపు ఆకర్షణగా నిలిచింది. దీనిని భారీ ఎత్తులో ఏర్పాటు చేశారు. ఆ మంచెను ఎక్కి చూస్తే అడవింతా కనిపిస్తుంది. అదేవిధంగా ఈ దీవికి వచ్చే పర్యాటకులకు సహాయం చేసేందుకు ప్రత్యేక సిబ్బంది సైతం అందుబాటులో ఉండనున్నారు. మొత్తంగా ఇక్కడికి వచ్చే పర్యాటకులు ఆనందంగా వెనుదిరిగేలా ఈ దీవిని ఏర్పాటు చేశారు.



### దేశ విదేశీయులను సైతం ఆకర్షించేలా..

దేశ విదేశీయులను సైతం ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసిన ఈ బ్లాక్ బెర్రీ ఐలాండ్ కు చేరుకోవడం చాలా సులువు. హైదరాబాద్ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడికి చేరుకోవొచ్చు. రాష్ట్ర రాజధాని నుంచి సుమారు 220 కిలో మీటర్ల దూరంలో ఈ ఐలాండ్ ఉంది. దీనిని సందర్శించిన తరువాత పర్యాటకులు సమీపంలోనే ఉన్న రామప్ప ఆలయం, లక్నవరం సరస్సు, బోగత వాటర్ ఫాల్స్ ను సందర్శించొచ్చు. అందంగా తీర్చిదిద్దిన ఈ బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను ఇటీవలే మంత్రి సీతక్క సైతం సందర్శించి పరిశీలించారు. అందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు. త్వరలోనే దీనిని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఈ ఐలాండ్ రాష్ట్రానికి కాదు.. దేశానికే పేరు తెస్తుందని ఆకాంక్షించారు.

### ఎలా చేరుకోవాలంటే...?

తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాల నుంచి ఈ బ్లాక్ బెర్రీ దీవికి చేరుకోవొచ్చు. హైదరాబాద్ నుంచి ఏటూరునాగారం, మంగపేట, భద్రాచలం వైపు వచ్చే బస్సుల్లో పస్రా వద్ద దిగితే ఇక్కడికి చేరుకోవొచ్చు. అదేవిధంగా ఏపీ నుంచి రావాలంటే భద్రాచలం వచ్చే బస్సుల్లో ఎక్కి భద్రాచలం వద్ద దిగాలి. అక్కడి నుంచి వరంగల్, హైదరాబాద్, హనుమకొండకు వెళ్లే బస్సుల్లో వస్తే ఇక్కడికి చేరుకోవొచ్చు.



### ధరల వివరాలు...

బ్లాక్ బెర్రీ దీవికి సంబంధించిన పూర్తి వివరాలు తెలిపేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను సైతం రూపొందిస్తున్నారు. అయితే, ధర విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఒక్కొక్కరికి రోజుకు సుమారుగా రూ. 2 వేల వరకు ఉండే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు.







**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com |
whatsapp-
7436939999

Follow: @ANNTELUGU
ANN తెలుగు
26-12-2024
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 25 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి నోటీసులు



- 27న విచారణకు హాజరు అవ్వాలని నోటీసులిచ్చిన మాసబ్ ట్యాంక్ పోలీసులు
- బంజారాహిల్స్ సీఐ ఇచ్చిన ఫిర్యాదుతో నోటీసులు జారీ

05

## ఉదయం ఉల్లిదోశ, రాత్రి బిర్యానీ..



- హైదరాబాదీల టాప్ ఫుడ్ ఆర్డర్లు ఇవే
- ఫేవరెట్ స్వీటుగా డబుల్ కా మీటా

05

## పొన్నంకు రాహుల్ లేఖ



- ప్రత్యేక అభినందనలు తెలిపిన అగ్రనేత
- హామీలు అమలు చేస్తున్నందుకు సర్కారుకు ప్రశంసలు

05



## మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం

**ఆకలి తీర్చిన ఆలయాల స్ఫూర్తిగా పథకాల అమలు**

ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన, క్రైస్తవులకు ప్రాధాన్యం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మెదక్ జిల్లాకు వరాలు.. ఏడుపాయల దర్శనం

వివరాలు 5లో



ప్రధాని నరేంద్రమోదీతో

## చంద్ర బాబు భేటి

- గంటపాటు కీలక అంశాలపై చర్చ
- వచ్చే బడ్జెట్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని వినతి

**న్యూ ఢిల్లీ, మహా :** ధాని నరేంద్రమోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీ లో భేటీ అయ్యారు. రాబోయే కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. గత ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు పనుల్లో పురోగతిని చంద్రబాబు వివరించినట్టు సమాచారం. దాదాపు గంటకు పైగా ప్రధానితో చంద్రబాబు సమావేశం కొనసాగింది.



తెలంగాణలో

## కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పర్యటన

**హైదరాబాద్, మహా:** కర్ణాటక డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ తెలంగాణకు చేరుకున్నారు. సోమవారం ఆయనను బేగంపేట విమానాశ్రయంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై చర్చించారు. దీనితోపాటు పలు ఇరు రాష్ట్రాలకు సంబంధించిన తాజా రాజకీయ అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో పలువురు కీలక నేతలు ఉన్నారు.



# పథకాల సంక్రాంతి

**ప్రజలకు రేవంత్ కానుకల కాంతి**

## రైతులకు పండుగ

ఇంటింటా.. సంతోషాల వెలుగులే లక్ష్యంగా

ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సీఎం

సంక్రాంతి అంటే వ్యవసాయం చేసే రైతులు ధాన్యం రాశులు పోసి, కుటుంబమంతా గుంపులుగా చేరి, సంతోషాన్ని పంచుకునే రోజు. ఇపుడు ఆ సంక్రాంతిని మరింత కాంతిగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ప్రతి ఇంటికీ కానుకల కాంతి ఇవ్వబోతున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తును ముఖ్యమంత్రి పూర్తిచేశారు. ఈనెల 30న జరిగే కేబినెట్ లో పలు కీలక నిర్ణయాలు తీసుకోనుండగా, సంక్రాంతికి ప్రతీ పల్లెలో సంతోషంగా వెల్లివెరిసేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. - మహా, హైదరాబాద్

05







## ములుగులో మరో అద్భుతం

**జలగులాంచా వాగు మధ్యలో ద్వీపం**

**కనువిందు చేస్తున్న బ్లాక్ బెర్రీ ఐలాండ్.. టూరిస్టుల విజిట్‌కు బెస్ట్ ప్లేస్**

ప్రకృతి అందాలంటే ఎవరైనా ఇష్టపడుతారు. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం, పక్షుల కిలకిల, ఇసుక తిన్నెలు, జంతువుల సందడి, మధురమైన శబ్దం చేస్తూ పారే నదుల అందాన్ని చూడాలి.. అక్కడ కొద్దిసేపు సేద తీరాలన్న కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుంది. ఇలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి శుభవార్త చెప్పింది. ములుగు జిల్లాలో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. అడవుల అందాన్ని ప్రజలకు చూపించి కనువిందు చేయాలన్న ఉద్దేశంతో 'బ్లాక్ బెర్రీ ఐలాండ్' కు శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి - పస్ర మధ్య అటవీ ప్రాంతంలో ఎకోటూరిజం మరియు అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ ఐలాండ్ ను ఏర్పాటు చేసింది. జలగులాంచా వాగు మధ్యలో సుమారు ఐదు ఎకరాలలో ప్రకృతి వనంలో ఈ ద్వీపాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో ఈ ఐలాండ్ మెరిసే వెలుగులతో కనువిందు చేస్తుంది. - మహా

అబద్ధాల్లో కాంగ్రెస్‌కు

## ఆస్కార్ ఇవ్వొచ్చు

**అంబేద్కర్ ను అవమానించిన పార్టీ కాంగ్రెస్సే**

అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ

దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి

నైతిక విలువలకు కట్టుబడి ప్రధాని పదవినే త్యజించిన మహనీయుడు

వాజ్ పేయి ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి

కిషన్ రెడ్డి, లక్ష్మణ్ లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సంజయ్

**హైదరాబాద్, మహా :** బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని నేడు ఆయనపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అబద్ధాలను ప్రచారం చేయడంలో కాంగ్రెస్ గోబెల్స్ ను మించి పోయిందని, అబద్దాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి వస్తే అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

మిగతా 5లో



**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 78,472.87 |
| నిఫ్టీ ↗ | 23,727.65 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.8 | 174 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.8 | 174 |
| రిటైల్ గుడ్డు ధర | 6.15 | 184.44 |

నేడు ముఖ్యమంత్రితో

## సినీ ప్రముఖుల భేటీ

**దిల్ రాజు ఆధ్వర్యంలో కలవనున్న చిరంజీవి, వెంకటేష్, నిర్మాతలు, నటులు**

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం
- భేటీలో డిప్యూటీ సీఎం, మంత్రులు
- సంధ్య వివాదానికి తెర.. చిత్రపరిశ్రమ సమస్యలపై చర్చ
- శ్రీతేజ్‌కు రూ.2 కోట్ల సాయం

04



## వేగం పుంజుకున్న ఈ కార్ రేస్ కేసు దర్యాప్తు

- ఇక కేటీఆరే తరువాయి.. దానకిషోర్ విచారణతో కీలక పరిణామం
- దాన కిషోర్‌ను ఏడు గంటలు ప్రశ్నించిన ఏసీబీ అధికారులు
- త్వరలోనే నోటీసుల జారీకి ఏసీబీ నిర్ణయం

వివరాలు 4లో

## రాష్ట్రంలో రెండు రోజులు వర్షాలు



**అల్ప పీడనం ప్రభావం**

**ఒక్క సారిగా మారిపోయిన వాతావరణం**

**హైదరాబాద్, మహా :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తెలంగాణ రాష్ట్రంపైనా ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రంలోని చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ నగరంలోని పలు చోట్ల బుధవారం తెలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది.

మిగతా 5లో



# రాష్ట్రంలో రెండు రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

నిన్న రాత్రి నుంచే నగరంలోని పలు చోట్ల తేలికపాటి వాన పడింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోనూ మోస్తరు వర్షం కురిసింది. బుధవారం రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మేఘాలు అవరించి చల్లటి గాలులు వీస్తున్నాయి. మంగళవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ జిల్లాల్లోని పలు చోట్ల చిరు జల్లులు కురిశాయి. నల్గొండ జిల్లా మాధూరులో 1.1 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో 1.1 సెం.మీ వర్షం కురిసింది. మరోవైపు, బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతుండటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. కోస్తా జిల్లాల్లో నేటి నుంచి రెండురోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీ, ఉత్తర తమిళనాడు తీరాలవైపు అల్పపీడనం కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం తీరం సమీపంలో కదులుతుండటంతో ఆకాశం మేఘావృతమై తేలికపాటు వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు, చలి గాలులు కూడా వీస్తున్నాయి. అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. బుధవారం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కోస్తాలో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజులపాటు కోస్తాలోని అనేక ప్రాంతాలు, రాయలసీమలోని పలు చోట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో చేపల వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# అబద్ధాల్లో కాంగ్రెస్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

నేడు అంబేద్కర్ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ హయాంలో భారతరత్న అవార్డు అంబేద్కర్ కు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరా, కామరాజ్ సహా 21 మందికి భారతరత్న అవార్డులను ప్రకటించారు. కానీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు మాత్రం ఇవ్వలేదు. ఆయన ఎందులో తక్కువ. ఆయన చేసిన తప్పేంది? అని ప్రశ్నించారు. ఈరోజు వాజ్ పేయి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓ.బీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తదితరులతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారితో కలిసి బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి,



భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ప్రోక్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన వారి చలువేనని, పార్లమెంట్ లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి అని గుర్తు చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో వాజ్ పేయి నడిచారని, వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోడీ అని పేర్కొన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నాయకుడన్నారు. నాడు కేసీఆర్, నేడు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు 70 ఎంఎం సినిమాలు, గ్రాఫిక్స్ చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదని మండిపడ్డారు. అంబేద్కర్ విషయంలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారంటూ అబద్దాలను ప్రచారం చేయడంలో ఆస్కార్ ను మించి అవార్డు ఇవ్వాల్సి వస్తే అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. రెండు సార్లు లోక్ సభ ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించేందుకు స్వయంగా నెహ్రూ ప్రచారం చేశారని, పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విరుచుకుపడ్డారు. అంబేద్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న పార్టీ బీజేపీ. అంబేద్కర్ పంచ్ తీర్థ్ ను ఏర్పాటు చేసి ఆయన ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్న పార్టీ బీజేపీ. వారికి భారత రత్న అవార్డు ఇచ్చి గౌరవించిన పార్టీ బీజేపీ. అని వివరించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి నోటీసులు

**27న విచారణకు హాజరవాలని నోటీసులిచ్చిన మాసబ్ ట్యాంక్ పోలీసులు**

**బంజారాహిల్స్ సీఐ ఇచ్చిన ఫిర్యాదుతో నోటీసులు జారీ**

**హైదరాబాద్, మహా :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27న ఉదయం 10 గంటలకు పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలని పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడంటూ గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కౌశిక్ రెడ్డితో పాటు 20 మంది అనుచరులను నిందితులుగా పోలీసులు చేర్చారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్ టాప్ చేస్తున్నారంటూ ఫిర్యాదు చేయడానికి వచ్చిన సమయంలో సీఐతో కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ కేసులో కౌశిక్ రెడ్డిని డిసెంబర్ 6న పోలీసులు అరెస్ట్ చేశారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచినప్పుడు ఆయనకు కోర్టు వెంటనే బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల విచారణకు సహకరించాలని, పోలీసులు ఈ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా సహకరించాలని, విచారణకు హాజరుకావాలని గతంలో బెయిల్ ఇచ్చిన సమయంలో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఎల్లుండి మాసబ్‌ట్యాంక్ పోలీసుల ముందు కౌశిక్ రెడ్డి విచారణకు హాజరుకావాల్సి ఉంది. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మాసబ్‌ట్యాంక్ పోలీసులు కేసు నమోదు చేసి.. విచారణకు రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 4న




పాడి కౌశిక్ రెడ్డితో పాటు దాదాపు 20 మంది తన అనుచరులతో కలిసి బంజారాహిల్స్ పీఎస్‌కు వెళ్లారు. అయితే ఎస్‌హెచ్‌వోగా ఉన్న సీఐ రాఘవేంద్ర వేరే పనిమీద బయటకు వెళ్తున్న క్రమంలో సీఐతో ఎమ్మెల్యే వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా సీఐకి సంబంధించిన వాహనాన్ని అడ్డుకోవడమే కాకుండా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సీఐకు, ఎమ్మెల్యేకు మధ్య కాసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ విషయంలో తన విధులకు ఆటంకం కలిగించారంటూ ఎస్‌హెచ్‌వోగా ఉన్న రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరింత విచారణ కోసం కౌశిక్ రెడ్డికి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది.

# నేడు ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల భేటీ

**దిల్ రాజు ఆధ్వర్యంలో కలవనున్న చిరంజీవి, వెంకటేష్, నిర్మాతలు, నటులు**

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం
- భేటీలో డిప్యూటీ సీఎం, మంత్రులు
- సంధ్య వివాదానికి తెర.. చిత్రపరిశ్రమ సమస్యలపై చర్చ
- శ్రీతేజ్‌కు రూ.2 కోట్ల సాయం




**హైదరాబాద్, మహా:** ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డితో సినీప్రముఖుల సమావేశం గురువారం జరగనుంది. సీఎంతో తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధిపైఈ భేటీలో చర్చించనున్నట్లు సమాచారం. భేటీకి సంబంధించి ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఇప్పటికే ప్రకటించారు. 'సీఎంతో భేటీపై హీరోలు, నిర్మాతలకు సమాచారం ఇస్తున్నా' అని దిల్‌రాజు తెలిపారు. సినిమా మనిషిగా చిత్రపరిశ్రమకు వారధిగా ఉంటాననే తనను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారని దిల్‌రాజు తెలిపారు.

**రూ.2కోట్ల సాయం అందజేసిన పుష్ప-2 టీమ్**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్ కుటుంబానికి రూ.2కోట్ల పరిహారాన్ని అందజేస్తున్నామని నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజుతో కలిసి పరామర్శించిన అనంతరం పరిహారాన్ని అల్లు అరవింద్ ప్రకటించారు. హీరో అల్లు అర్జున్ తరపున రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు, పుష్ప2 నిర్మాత రవిశంకర్‌తో అల్లు అరవింద్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి బాస్కర్‌తో అల్లు అరవింద్ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పరిహారం వివరాలను వెల్లడించారు.

**ఎఫ్‌డీసీ తరపున**

బాబు వేగంగా కోలుకుంటున్నాడని పరిహారం సొమ్ము సద్వినియోగం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సీఎంతో సినీ ప్రముఖులు భేటీ కానున్నారని వివరించారు. కాగా గురువారం భేటీతో సినీపరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య తలెత్తే వివాదాలు పూర్తిగా సమసిపోనుండగా, వారధి లాంటి వ్యవస్థ కూడా ఏర్పడనుంది.



# బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

**రాష్ట్రం నుంచి హాజరు కానున్న సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**తెలంగాణ ప్రజా ప్రభుత్వ విధానాలపై రేవంత్ ప్రసంగం**

**న్యూఢిల్లీ, మహా :** కాంగ్రెస్ పార్టీకి జాతిపిత మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేదికపై ఈ సారి సీడబ్ల్యూసీ సమావేశాలు జరుగుతున్నాయి. గురు, శుక్రవారాలలో కర్ణాటకలోని బెలగావి వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) భేటీ కానుంది. నవ్ సత్యాగ్రహ బైఠక్ అని నామకరణం చేసిన ఈ సమావేశాలకు పలువురు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానున్న సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీడబ్ల్యూసీ దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి తదితరులు వెళ్తున్నారు. ఉదయం హైదరాబాదు నుండి ప్రత్యేక విమానంలో బెల్గాం వెళ్ళనున్న కాంగ్రెస్ నాయకులు బర్ 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఇక 27వ తేదిన మధ్యాహ్నం 2.30 గంటలకు మహాత్మాగాంధీ నగర్‌లో ఈ సీడబ్ల్యూసీ సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరవుతారు. 1924, డిసెంబర్ 26వ తేదీన మహాత్మా గాంధీ నేతృత్వంలో కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించారు. వందేళ్ళ అనంతరం అదే స్ఫూర్తితో ఈ సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిచడం పార్టీలో నూతనోత్సహాన్ని నింపేందుకు దోహదపడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖలతోపాటు దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. అలాగా ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకొంది. దీంతో భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేసే అవకాశాలున్నాయి. అధికార ఎన్డీయేను ఎలా ఎదుర్కోవాలి, ఢిల్లీ అసెంబ్లీలో ఒంటరిగా బరిలో దిగుతోన్న వేళ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఈ సందర్భంగా పార్టీ నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. వచ్చే ఏడాది జరిగే తమిళనాడు తదితర రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలపై పార్టీ చర్చించే అవకాశాలున్నాయి. తెలంగాణతో సహా కర్నాటక హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకిచ్చిన వాగ్ధానాల అమలు, ఆయా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజల నుంచి వస్తున్న స్పందన తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చకు వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రం నుంచి ప్రతినిధులుగా వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు నేతలు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దేశ నేతలకు తెలియజేసే అవకాశాలున్నాయి. కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయ్యాలని.. అలాగే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. అలాంటి వేళ పార్లమెంట్‌లో రెండు రోజుల పాటు దీనిపై చర్చను ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని పిలవడం ఫ్యాషన్ అయిపోయిందంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. అన్ని సార్లు దేవుడి పేరు తలిస్తే స్వర్గ లోకం సంప్రాప్తిస్తోందంటూ ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశాయి. ఆ క్రమంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల దాడితోపాటు నిరసనలు సైతం చేపట్టారు. అంబేద్కర్ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న దోరణిని రదేశ ప్రజలకు తెలియజెప్పే క్రమంలో ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న అంశంపై సమావేశం ఒక నిర్ణయానికి రానుంది.

# వేగం పుంజుకున్న ఈ కార్ రేస్ కేసు దర్యాప్తు

**ఇక కేటీఆరే తరువాయి.. దానకిషోర్ విచారణతో కీలక పరిణామం**

**దాన కిషోర్‌ను ఏడు గంటలు ప్రశ్నించిన ఏసీబీ అధికారులు**

**త్వరలోనే నోటీసుల జారీకి ఏసీబీ నిర్ణయం**

**హైదరాబాద్, మహా :** ఫార్ములా ఈ కార్ కేసు దర్యాప్తులో కీలక పరిణమాం చోటు చేసుకుంది. హైకోర్టు ఆదేశాలు అందడంతో ఏసీబీ అధికారులు ఫిర్యాదు దారుడు. సీనియర్ ఐఎఎస్ అధికారి దాన కిషోర్ ను విచారించింది. దాన కిషఓర్ ను దాదాపు ఏడు ఘంటచల పాటు ప్రశఅనిచతిన ఏసీబీ అధికారులు అతడిచ్చిన స్టేట్ మనెంట్ ను పరిశీలిస్తున్నారు. త్వరలోనే మాజీ మంత్రి కేటీఆర్ కు నోటీసులు జారీ చేసి ిచారణకు రప్పించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ కార్ రేసు కేసును నమోదు చేసిన ఏసీబీ కేటీఆర్ ను ఏ1 గా పేర్కన్న విషయం తెలిసిందే. ఏ 2గా పేర్కొన్న మరో ఐఏఎస్ అధికారి అఅవింద్ కుమార్ ను కూడా విచారణకు రావాలని నోటీసులను పంపాలని అధికారుల నిర్ణయించారు. దాన కిషోర్ విచరణ సందర్భcగా ఏసీబ అధికారులు పలు కీలక డాక్యుమెంట్లను తీసుకున్నట్లు సమాచారం. దాన కిషఓర్ నుంచి తీసుకున్న డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న ఏసీబీ అధికారుల బృందం కేటీఆర్, అరవింద్ కుమార్ ల ముందు డాక్యుమెంట్లను ఉంచి చెల్లింపులపై ప్రశఅనించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చట్టబద్ధమైన ఎలాంటి అనుమతులు లేకుండా ఈ కార్ రేసును నిర్వహించారని, అలా నిర్వహించిన కార్యక్రమానికి నిబంధనలను ఉల్లంఘించి రూ. 46 కోట్ల మేర విదేశీ కరెన్సీని చెల్లించారని ఏసీబీ ప్రాథమికగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.

విదేశీ మారకం చెల్లించే సమయంలో నిబంధనల మేరకు ఆర్బీఐ అనుమతిని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ అలాంటిదేమీ జరగలేదని ఏసీబీ విచారణలో తేలింది. ఈమొత్తం వ్.వహారంతో సంబంధం ఉన్న వారందరికీ



నోటీసులు జారీ చేయడంతో పాటు సమగ్రంగా విచారించాలని ఏసీబీ బావిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కొంత మందిని ప్రశఅనించిన ఏసీబీ అధఖికారులు వారి నుంచి వాంగ్మూలాలను తీసుకున్నారు. త్వరలోనే మరికొంత మందిని ప్రశ్నించనున్నారు. ఫార్మ్యూలా సంస్థకు చెల్లించిన రూ. 5 కోట్లను ఎక్కడెక్కడి నుంచి వెళ్ళాయి, ఎవరి ఖాతాలకు చేరాయి, ఆ ఖాతాలెవరివి అన్న విషయాలపై కూడా ఏసీబీ దృష్టిసారించింది. విదేశీ కరెన్సీని ఇచ్చారన్న అభియోగాలు ఉండటంతో ఇప్పటికే ఈ వ్యవహారంపై ఈడీ కూడా కేసు నమోదు చేసేందుకు సన్నద్ధం కావడం, కేసులో సేకరించిన ఆధారాలను తమకు కూడా ఇవ్వాలని లేఖ రాయడం తదితర పరిణామాల నేపథ్యంలో కేసులో ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరుగకుండా చూడాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో కర్త, ఖర్మ, క్రియ అంతా తానే అని, ఇందులో అధికారుల తప్పిదం ఏమీ లేదని ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేయడంతో కేటీఆర్ ను విచారిస్తే మొత్తం వ్యవహారంపై స్పష్టత వస్తుందన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

# పొన్నంకు రాహుల్ లేఖ

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఏడాది పూర్తి చేసుకున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ విజయవంతంగా ముందుకువెళ్తుందంటూ ప్రశంసించారు. ఇందిరమ్మ రాజ్యంలో మీ మార్గదర్శకత్వంలో మరింత ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి రాసిన లేఖ కి ప్రతిస్పందనగా ఆయన లేఖ రాశారు. 'హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. రవాణా శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వానికి నా



శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మా దార్శనికతను సాకారం చేసే దిశగా మీరు నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నాను' అంటూ రాహుల్ పేర్కొన్నారు.

# వాజ్‌పేయీకి ముర్ము, మోదీ, చంద్రబాబు నివాళులు

**సేవలను గుర్తు చేసుకున్న నేతలు.. వాజ్‌పేయీ 100వ జయంతి వేడుకలు**



**ఢిల్లీ, మహా:** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిల్లీలోని 'సదైవ్ అటల్'ను బుధవారం ఉదయం సందర్శించారు.

**పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు**

ఈ క్రమంలో పూలమాలలు వేసి వాజ్‌పేయీకి నివాళులర్పించారు. వాజ్‌పేయీ స్మారకార్థం ఏర్పాటు చేసిన ప్రార్థనా సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో వాజ్‌పేయీ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత వాజ్‌పేయీకి ఆయన దత్తపుత్రిక నమితా కౌల్ భట్టాచార్య సైతం నివాళులర్పించారు.

# పథకాల సంక్రాంతి



**మహా, హైదరాబాద్:** సంక్రాంతి అంటే వ్యవసాయం చేసే రైతులు ధాన్యం రాశులు పోసి, కుటుంబమంతా గుంపులుగా చేరి, సంతోషాన్ని పంచుకునే రోజు. ఇపుడు ఆ సంక్రాంతిని మరింత కాంతిగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ప్రతి ఇంటికీ కానుకల కాంతి ఇవ్వబోతున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తును ముఖ్యమంత్రి పూర్తిచేశారు. ఈనెల 30న జరిగే కేబినెట్ లో పలు కీలక నిర్ణయాలు తీసుకోనుండగా, సంక్రాంతికి ప్రతీ పల్లెలో సంతోషంగా వెల్లివెరిసేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ప్రధానంగా రైతులకు పండుగ చేయనుంది. ఇప్పటికే వడ్లకు బోనస్ తో రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం హామీనిచ్చినట్లుగా రైతుభరోసా కూడా ప్రారంభించనుంది. ప్రతీ రైతు ఖాతాలో టింగ్ టింగ్.. టింగ్ అంటూ మోతమోగేలా ఎకరానికి రూ.7,500చొప్పున నగదు వేయనుంది. ఇంకా ఎన్నో పథకాలు.. ఎన్నో కార్యక్రమాలు. ఈ సంక్రాంతి మామూలుగా ఉండదని రేవంత్ సర్కార్ ఊరిస్తోంది.

**రైతు భరోసా షురూ**

ఈ సంక్రాంతికి రైతుభరోసా ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎకరానికి 7,500 రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధమయింది. రైతు భరోసా కింద తొలి విడత నిధులను జమ చేయాలని నిర్ణయించుకున్న ప్రభుత్వం అందుకోసం విధివిధానాలను కూడా ఖరారు చేసింది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తించేలా తొలుత నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే 10 ఎకరాల్లోపు ఉన్న వారికి మాత్రమే నిధులను అందజేస్తారు. ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం రైతు భరోసా నిధులను కూడా జమ చేయాలని నిర్ణయించింది. దీంతో గ్రామాల్లో ప్రభుత్వానికి సానుకూలత పెరగనుంది. జనవరి 10కల్లా కేబినెట్ సబ్ కమిటీ నివేదికలు ఫైనల్ చేసి, రైతుభరోసా నిధులను సంక్రాంతికి ముందు రోజు నుండే వేసే అవకాశాలున్నాయి. రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు రైతుభరోసా పథకంలో చెల్లిస్తారు. రైతులకు సంబంధించి ఇప్పటికే 2లక్షల రుణమాఫీ పూర్తిచేయడంతో పాటు బోనస్ ద్వారా ప్రభుత్వం రైతుల విశ్వాసం పొందుతోంది. రైతుభరోసా అమలైతే రైతులకు సంబంధించి ఇచ్చిన హామీలు నెరవేర్చినట్లవుతుంది.

**ఇందిరమ్మ ఇండ్లకు సై**

ఇందిరమ్మ ఇళ్లను సంక్రాంతికి ప్రారంభించనుంది. తొలి విడతలో సొంత స్థలం ఉన్నవారి ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇస్తూ ఆదేశాలను జారీ చేయనుంది. ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను దశల వారీగా విడుదల చేయనుంది. దీని కోసం ఇప్పటికే తెలంగాణ సర్కార్ యాప్‌ను సిద్ధం చేసింది. దీని ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. ఇప్పటి వరకు దాదాపు 40 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్ సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి వెల్లడించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి 7వ తేదీ నాటికి పూర్తవుతుందని.. లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. జనవరి 10లోపు జాబితాలు ఫైనల్ చేసి, సంక్రాంతికి ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రతీ మండలంలో కొన్ని ఇళ్ళయినా మంజూరీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. సంక్రాంతికి అన్ని నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ళ పథకం ప్రారంభించాలన్న పట్టుదలతో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తోంది.

**ఈ మూడు తర్వాత.. స్థానిక మూడ్**

ఈ మూడు పథకాలను ప్రారంభించి స్థానిక సమరానికి ప్రభుత్వం సై అనే అవకాశాలున్నాయి. మూడు పథకాలను ప్రారంభించగానే మండలపరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. సంక్రాంతి లోగా బిసి కమిషన్ నివేదికలు కూడా ప్రభుత్వానికి అందనుండగా, రిజర్వేషన్లపై నిర్ణయాలు తీసుకుని ఈ సంక్రాంతి నుండి గ్రామాల్లో రాజకీయ వేడిని కూడా రగిలించనుంది.

## కొత్త కార్డులొస్తున్నాయ్

**కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను కూడా సంక్రాంతి నుంచే ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల శాసనసభ సమావేశాల్లో దీనిని ప్రకటించారు. కొత్త రేషన్‌కార్డులకు సుమారు 10 లక్షల దరఖాస్తులు రాగా, ఇప్పటికే ఉన్నకార్డు ల్లో అదనంగా సభ్యుల చేర్పులకు 26 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిపై కసరత్తుచేసి సంక్రాంతి నుంచి కొత్త కార్డులు పంపిణీ చేయనున్నారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పులు, చేర్పులు చేసి, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని డిజిటల్ కార్డులను పంపిణీకి చర్యలు చేపట్టనున్నారు.**



## ఉదయం ఉల్లిదోశ, రాత్రి బిర్యానీ..

### హైదరాబాదీల టాప్ ఫుడ్ ఆర్డర్లు ఇవే

**హైదరాబాద్, మహా:** ఉదయం ఉల్లి దోశ.. రాత్రి బిర్యానీ ఇంకేమొద్దు బాస్. ఈ జిందగీకి ఇది చాలు అంటున్నారు ఎక్కువమంది హైదరాబాదీలు. 'హౌ హైదరాబాద్ స్విగ్గీడ్' నివేదికలో పలు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. 2024లో హైదరాబాదీలు సుమారు 1.57 కోట్ల బిర్యానీ ఆర్డర్లు చేయగా.. ప్రతి నిమిషానికి 34 బిర్యానీలను ఆర్డర్ చేసినట్టు తెలిపింది. అటు హైదరాబాదీల ఫేవరెట్ స్వీటుగా 'డబుల్ కా మీటా' నిలిచింది. ఇక చికెన్ బిర్యానీల విషయానికొస్తే.. 2024లో హైదరాబాద్‌లో ఏకంగా 97.21 లక్షల చికెన్ బిర్యానీ ప్లేట్లు ఆర్డర్ అయ్యాయి. అంటే ప్రతి ఒక్క నిమిషానికి 21 చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేశారు. అలాగే ఓ ఫుడ్డీ 60 బిర్యానీల కోసం ఒకే ఆర్డర్‌లో రూ.18,840 వెచ్చించాడట. అలాగే ఈ ఏడాది స్విగ్గీలో మొత్తం 4,46,000 చికెన్ బిర్యానీలను ఆర్డర్ చేశారు. అటు టీ20 ప్రపంచకప్ సమయంలో 8,69,000 ప్లేట్ల చికెన్ బిర్యానీని లాగించారు. ఇక హైదరాబాదీల బ్రేక్‌ఫాస్ట్ విషయానికొస్తే.. వారు దోశలను ఎక్కువగా ఇష్టపడుతున్నారని, అందులోనూ ఉల్లిదోశపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారని ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫార్మ్ స్విగ్గీ తెలిపింది. దేశంలో ఉదయం పూట ఎక్కువగా దోశను ఆర్డర్ చేసింది హైదరాబాద్ వాసులే అని తేలింది. ఆనియన్ దోశలు అటుంచితే.. సాదాసీదా దోశలు కూడా ఈ ఏడాది ఏకంగా 17.54 లక్షల ఆర్డర్లు జరిగాయి.

# మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం



**మెదక్, మహా:** కాంగ్రెస్ పేదల సంక్షేమ ప్రభుత్వం అని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, లక్ష్మీకాంతరావు, సంజీవరెడ్డిలతో కలిసి మెదక్ జిల్లాలో పర్యటించారు. క్రిస్మస్ పర్వదినాన్ని, మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మెదక్ చర్చిని సందర్శించారు. చర్చి నిర్వాహకులు రెడ్ కార్పెట్ వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ఇంచార్జి బిషప్ రెవరెండ్ రుబెన్ మార్క్, ప్రిస్బిటర్ ఇంచార్జి శాంతయ్య గురువులు ప్రార్థన చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగను, ఆలయ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మెదక్ చర్చి ప్రాంగణానికి పార్టీ అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి విచ్చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మెదక్ చర్చికి వేలాదిగా తరలివచ్చిన ప్రతీ ఒకరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్ల క్రితం కరువును నిర్మూలించేందుకు, పనికి ఆహార పథకంతో ప్రజలకు పని కల్పించి భోజనం పెట్టాలనే గొప్ప ఆలోచనతో దేవాలయం నిర్మించినట్లు తెలిపారు. దేశంలోనే గొప్ప దేవాలయంగా ఫరిడవిలుతున్న మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం అని కొనియాడారు. దేశ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ఆలయాన్ని భవిష్యత్లో మరింత అద్భుతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు చెప్పడంతో అభివృద్ధికి అవసరమైన నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు.

**ఏడుపాయల దర్శనం**

ముందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవాలయానికి వెళ్ళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు, సీఎస్ఐ చర్చి ట్రెజరర్ గంట సంపత్, సెక్రెటరీ శాంసన్ సందీప్ తదితరులు ఉన్నారు.

## నాడు పీసీసీ చీఫ్‌గా వచ్చా..

ఈ చర్చితో తనకు మంచి అనుబంధం ఉందని, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు మెదక్ చర్చిని దర్శించుకొని మళ్ళీ ఏడాదికి సీఎం హోదాలో చర్చికి వస్తాను అని చెప్పడం జరిగిందని సీఎం రేవంత్ అన్నారు. చెప్పిన విధంగా ఇక్కడికి సీఎం హోదాలో రావడం జరిగిందని తెలిపారు. అప్పుడే రాష్ట్రంలో పేదల ప్రభుత్వం వస్తుందని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. వందేళ్ల ఉత్సవాలు, క్రిస్మస్ సందర్భంగా భక్తులతో కలిసి పండుగ జరుపుకోవాలని ఇక్కడికి రావడం జరిగిందన్నారు. పేదల ప్రభుత్వంలో రైతులకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇల్లు దళిత క్రైస్తవులు, గిరిజనులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత వైద్యాన్ని 10 లక్షలతో, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలో రూ. 21 వేల కోట్ల రైతు రుణ మాఫీ పూర్తి చేశామని చెప్పారు.

### జనవరి 9న ఉదయం 5 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం

## ఉచిత టోకెన్ల జారీ : టీటీడీ ఈవో



**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్‌లతో పాటు (తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు) కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు.

కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# రైతు కూలీలకు గుడ్‌న్యూస్

### త్వరలో అకౌంట్లలో రూ.6 వేలు జమ

### కేబినెట్‌లో చర్చ అనంతరం నిధులు జమ



**హైదరాబాద్, మహా :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి మరో కీలక హామీ నెరవేర్చేందుకు సిద్ధమైంది. ఇప్పటికే రూ. 2 లక్షల రుణమాఫీని నాలుగు విడతల్లో అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి నుంచి రైతు భరోసా ఇచ్చేందుకు సన్నద్ధమవుతోంది. అందుకు సంబంధించిన విధివిధానాలు రూపొందించే పనిలో వ్యవసాయశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీల్లో రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేల సాయం కూడా ఒకటి. రాష్ట్రంలో భూమిలేని పేద రైతు కూలీలకు ఈ నగదు జమ చేస్తామని చెప్పారు. తాజాగా ఈ పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలకు ఎలాంటి సాగు భూమి లేదని ధరణి కమిటీ నివేదిక ద్వారా వెల్లడైంది. వీరిలో 70శాతం దళితులేనని తెలిపింది. భూమి లేని పేదలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వారందరికీ డబ్బులు జమ చేయాలని భావిస్తున్నారు. అందుకు ఉపాధి హామీ కార్డులు, కులగణన సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకోవాలని చూస్తోంది. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకున్న రైతు కూలీలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి ఇప్పటికే సమాచారం సేకరిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆ డేటా సేకరించిన తర్వాత.. అర్హులను ఎంపిక చేసి వారికి మాత్రమే రూ. 12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. మొదటి విడతగా వచ్చే నెలలో రూ.6 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

ఇక ఈనెల 30న తెలంగాణ మంత్రి మండలి సమావేశం సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో రైతు కూలీలకు ఇచ్చే రూ. 12 వేలపై కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. వీటితో పాటుగా కేబినెట్ భేటీలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకంపైనా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట బోర్డు ఏర్పాటుకు ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. 20 మంది సభ్యులతో ఈ బోర్డును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కొత్త రేషన్ కార్డులపై కూడా కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. ఇప్పటికే ఆయా పథకాల అమలుకు విధివిధానాలు ఖరారు కాగా.. మంత్రి మండలిలో చర్చ అనంతరం వాటికి ఆమోద ముద్ర పడనుంది.




INDIAN YOUTH CONGRESS

Uday Bhanu Chib
President

December 25, 2024

Dear Shiva Charan Reddy Jakkidi,

I am hereby pleased to appoint you as President, Telangana Pradesh Youth Congress with immediate effect.

Indian Youth Congress is confident that you will devote your full time and energy to further strengthen the organization and as well as the Congress Party under the able and dynamic leadership of Sh. Mallikarjun Kharge Ji, Smt. Sonia Gandhi Ji & Sh. Rahul Gandhi Ji.

(Uday Bhanu Chib)

Shri Shiva Charan Reddy Jakkidi,
President,
Telangana Pradesh Youth Congress

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డి

### ఉత్తర్వులు జారీచేసిన అధిష్టానం

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డిని నియమిస్తూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో శివచరణ్ రెడ్డి అత్యధిక ఓట్లతో ప్రత్యర్థులపై ఘనవిజయం సాధించగా, బుధవారం ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.

## కేవలం రూ.50 చెల్లిస్తే చాలు

### మీ ఇంటికే కొత్త పాన్ కార్డు

**హైదరాబాద్,మహా:** కేవలం రూ.50 చెల్లిస్తే చాలు మీ ఇంటికే కొత్త పాన్ కార్డ్ రూ.50 వేల కంటే ఎక్కువ లావాదేవీలు, ఐటీఆర్ దాఖలు, బ్యాంక్ డిపాజిట్లకు పాన్ తప్పనిసరి. అయితే మీరు క్యూఆర్ కోడ్‌తో ఉండే కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే ఈజీగా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ముందుగా NSDL వెబ్‌సైట్‌కి వెళ్లి పాన్, ఆధార్, DOB వంటి వివరాలు నమోదు చేయాలి. రూ.50 చెల్లిస్తే 15-20 రోజుల్లో కార్డ్ మీ ఇంటికి వస్తుంది. NSDL వెబ్ సైట్లో దరఖాస్తు చేసిన 24 గంటల్లోపు మీకు ఈ-పాన్ నెంబర్ వస్తుంది. దాన్ని కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# మహిళలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్సీ కవిత ధ్వజం.. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు, క్రిస్మస్ కానుకలు ఏమాయే అని ప్రశ్న

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారని. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారన్నారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదని. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడిందన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదని, మహిళలు చూస్తూ ఊరుకోబోరని, కచ్చితంగా ప్రశ్నిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టిందని, తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయయోద్దని, కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబిన్, పత్తి వంటి పంటలను మద్ధతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ఖవిత నిలదీశారు. ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్ధతు ధర ఇవ్వడం లేదని, చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందేనని ఢిమాండ్ చేశారు. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని, గోదావరి జలాలతో సింగూరును నింపారన్నారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేదయం దారుణమనని, కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.



# పీవీ సింధు పెళ్లి జరిగిన
## రిసార్టు విశేషాలు మీకు తెలుసా?



**హైదరాబాద్:** బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు.. హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది.

సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్ .. ఫ్రెంచ్ ఆల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హోటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హోటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు,జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి.

ఆ ఖరీదైన హోటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టయిల్‌లో ఆ హోటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు. రాజ్‌పుత్‌మొఘల్ ప్రావీణ్యం కూడా ఆ హోటల్ అందాల్లో కనిపిస్తుంది.

చాలా లగ్జరీ రూమ్‌లు, సూట్‌లు ఉన్నాయి. డైనింగ్, స్పా, రఫేల్స్ లాంగ్ బార్, రైటర్స్ బార్ ఉన్నాయి. క్రికెటర్ హార్దిక్ పాండ్యా, అతని మాజీ భార్య నటాషా స్టాన్‌కోవిక్.. గత ఏడాది ఈ హోటల్‌లోనే తమ వెడ్డింగ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.

# ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు
## విమానాల రాకపోకలకు అంతరాయం..!



దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఆవరించింది. ఓ వైపు ఆకాశం మేఘావృతమై ఉండగా.. మరో వైపు చలితో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి నగరంలో పలుచోట్ల జల్లులు కురవడంతో నగరం ఒక్కసారిగా చలి కొనసాగుతున్నది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలు, కనిష్ఠంగా 9 డిగ్రీల వరకు ఉండొచ్చని చెప్పింది. ఈ సీజన్‌లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ మంగళవారం రాత్రి ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. సెంట్రల్, సౌత్, ఈస్ట్ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వానపడింది. గరిష్ఠ ఉష్ణోగ్రత 20.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సీజన్‌లో సాధారణం కంటే గరిష్ఠ ఉష్ణోగ్రత కావడం విశేషం. ఇక ఢిల్లీలో వాయు కాలుష్యం స్వల్పంగా తగ్గింది. బుధవారం 6 గంటలకు ఏక్యూఐ 363గా నమోదైంది. ప్రస్తుతం ఢిల్లీలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 4 అమలవుతున్నది. ఇందులో భాగంగా నిర్మాణ కార్యకలాపాలపై పూర్తిగా నిషేధం అమలులో ఉంటుంది. నగరంలో ట్రక్కులు ప్రవేశించకుండా నిషేధం ఉంటుంది. విమానాల రాకపోకలకు అంతరాయం.. నగరవ్యాప్తంగా భారీగా పొగమంచు నేపథ్యంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులకు తెలిపింది. విమానాలు ఆలస్యం కావడంతో పాటు రద్దయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అప్‌డేట్స్ కోసం విమానాయాన సంస్థలను సంప్రదించాల్సిందిగా ప్రయాణికులకు సూచించింది. విమాన షెడ్యూల్‌ల కోసం విమానయాన సంస్థలతో తనిఖీ చేయాలని ప్రయాణికులను కోరారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ కూడా ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు.. విమాన స్టేటస్‌ని చూసుకోవాలని కోరింది. పొగమంచు కారణంగా రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. పొగమంచు కారణంగా ఢిల్లీకి వెళ్లే కనీసం 20 రైళ్లు ఆలస్యంగా నడిచాయి. ప్రభావిత రైళ్లలో గోవా ఎక్స్‌ప్రెస్, పూర్వా ఎక్స్‌ప్రెస్, కాళింది ఎక్స్‌ప్రెస్ మరియు రేవాఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.



## 50 వేల ఏండ్ల నాటి
# ఏనుగు!



సుమారు 50 వేల ఏండ్ల క్రితం నాటి ఏనుగు పిల్ల కళేబరాన్ని శాస్త్రవేత్తలు సైబీరియాలో కనుగొన్నారు. 80 మీటర్ల పొడవు, 110 కిలోల బరువున్న ఈ ఏనుగు వయస్సు ఏడాది ఉంటుందని వారు భావిస్తున్నారు. బటగైక అగ్ని పర్వత బిలంలో బయటపడిన ఈ మృతదేహం ఇప్పటికీ చెక్కు చెదరకపోవడం విశేషం!

## కారును ఢీకొట్టిన
# ప్రైవేటు బస్సు..
### ఐదుగురు మృత్యువాత




రాజస్థాన్ కరౌలీ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. అతివేగంగా వచ్చిన ప్రైవేటు బస్సు కారును ఢీకొట్టింది. కరౌలీగంగాపూర్ హైవేపై సాలెంపూర్ వద్ద జరిగిన ఘటన జరిగింది. ఇందులో కారులో ఉన్న ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. కారు గంగాపూర్ నుంచి కరౌలి వైపు వెళ్తుండగా ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న బస్సు అతివేగంతో వచ్చి కారును ఢీకొట్టింది. ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైంది. స్థానికులు వెంటనే పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతులను గుజరాత్‌కు చెందిన వారుగా గుర్తించారు. వారంతా గతంలో మధ్యప్రదేశ్ ఇండోర్‌లో నివాసం ఉండేవారని.. ప్రస్తుతం గుజరాత్ వడోదరలో నివాసం ఉంటున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. బస్సు డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి.. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు పోలీసులు. మృతుల బంధువులకు సమాచారం అందించిన పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## ఆ పబ్లిక్ నోటీసులు తప్పుడువి
# ఇదంతా బీజేపీ కుట్ర
### ఢిల్లీ సీఎం అతిషి



ఇవాళ పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. 'ఇవాళ వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.




## వాజ్‌పేయి జయంతి సందర్భంగా
# ప్రత్యేక నాణెం విడుదల

దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి నేడు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయి వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్చాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధనకడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ , బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

## కేన్‌బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు
# ప్రధాని మోదీ శంకుస్థాపన




**ఖజురహో:** కేన్‌బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేన్‌బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు.

ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.

# కజకిస్థాన్‌లో ఘోర ప్రమాదం
### 72 మందితో వెళ్తూ కుప్పకూలిన విమానం



**కజకిస్థాన్ :** కజకిస్థాన్ లో ఘోరం జరిగింది. ఇవాళ ఉదయం 72 మంది ప్రయాణికులతో వెళ్తూ ఓ విమానం కుప్పకూలింది. కజకిస్థాన్‌లోని అక్టౌ నగరలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. గ్రోజ్నీలో దట్టమైన పొగమంచు కారణంగా విమానాన్ని అత్యవసరంగా కజకిస్థాన్లోని అక్టౌ విమానాశ్రయంలో దించేందుకు పైలట్ ప్రయత్నించారు. అందుకోసం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కూడా కోరారు. ఇంతలో విమానం అక్టౌ విమానాశ్రయం పైకి వచ్చి చక్కెర్లు కొడుతూ కుప్పకూలింది. ప్రమాదం జరగగానే కజకిస్థాన్‌కు చెందిన రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.రెస్క్యూ సిబ్బంది విమానం నుంచి ఆరుగురు ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. మిగతావారి పరిస్థితి ఎలా ఉందనే విషయం తెలియాల్సి ఉంది.

# 3 ఏళ్ల పాప 700 ఫీట్ల లోతు బోర్‌వెల్‌లో
## 20 గంటలుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

**జైపూర్:** రాజస్థాన్‌లో మూడేళ్ల చిన్నారి, బోర్‌వెల్‌లో పడింది. ఆ పాప కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. కోట్‌పుత్లిబెహోర్ జిల్లాలోని 700 ఫీట్ల బోర్‌వెల్‌లో సుమారు 150 ఫీట్ల లోతులో ఆ అమ్మాయి చిక్కుకున్నది. ఆ చిన్నారిని రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నాయి. ఆ చిన్నారు పేరు చేతన. తండ్రికి చెందిన ఫార్మ్‌లో ఆడుతుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆ చిన్నారి బోర్‌వెల్‌లో పడిపోయింది. కెమెరా ద్వారా ఆ పాప మూమెంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆక్సిజన్ పైప్ ఆ బోర్‌వెల్‌లోకి వేశారు. తొలుత ఆ బోర్‌వెల్‌ను తొవ్వేందుకు ప్రయత్నించారు. కానీ అక్కడ ఉన్న మట్టి కూరుకుపోతున్న కారణంగా రెస్క్యూ ఆపరేషన్ కష్టంగా మారింది. ఓ రాడ్డుకు హుక్ పెట్టి ఆ పాపను బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



ఇటీవలే రాజస్థాన్‌లో ఓ బోర్‌వెల్ ఘటన జరిగింది. దౌసా జిల్లాలో అయిదేళ్ల చిన్నారి ఓ బోర్‌వెల్‌లో చిక్కుకున్నారు. ఆర్యన్ అనే అబ్బాయిని సుమారు 56 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత రక్షించారు. కానీ ఆ చిన్నారి మృతిచెందినట్లు ఆస్పత్రిలో డాక్టర్లు చెప్పారు.

# ఆర్మీ ఆఫీసర్
## అమితాబ్ జా మృతి పట్ల
## యూఎన్ సెక్రటరీ జనరల్ నివాళి




**న్యూఢిల్లీ:** ఐక్యరాజ్యసమితికి చెందిన పీస్‌కీపింగ్ దళంలో కమాండర్‌గా చేస్తున్న భారతీయ ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల యూఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ నివాళి అర్పించారు. సంక్లిష్టమైన సిరియాఇజ్రాయిల్ సరిహద్దు సమీపంలో .. యూఎన్ పీస్‌కీపింగ్ ఫోర్స్‌కు అమితాబ్ జా నాయకత్వం వహించారు. యూఎన్ డిస్ఎంగేజ్మెంట్ అబ్జర్వర్ ఫోర్స్‌కు తాత్కాలిక కమాండర్‌గా చేశారాయన. అయితే ఆయన ఆకస్మికంగా మృతి చెందడం పట్ల సెక్రటరీ జనరల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సిరియాలో అసద్ ప్రభుత్వం కూలిన సమయంలో.. యూఎన్డీఓఎఫ్‌కు యాక్టింగ్ ఫోర్స్ కమాండర్‌గా అమితాబ్ చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో డిప్యూటీ ఫోర్స్ కమాండర్‌గా చేరారు. అయితే సిరియాలో సంక్షోభం ఏర్పడిన సమయంలో ఆ దళానికి ఆయన యాక్టింగ్ చీఫ్‌గా చేశారు. యూఎన్‌డీఓఎఫ్ దళాన్ని 1974లో ఏర్పాటు చేశారు. భద్రతా మండలి ఆధ్వర్యంలో ఆ దళం .. ఇజ్రాయిల్, సిరియా సరిహద్దుల్లో కాల్పుల విమరణ చేపట్టేలా చూసుకుంటుంది. యూఎన్డీఓఎఫ్ దళంలో 201 మంది భారతీయ సైనిక సిబ్బంది ఉన్నది. ఆ దళంలో వివిధ దేశాలకు చెందిన 1117 మంది సైనికులు ఉన్నారు.

# బీజేపీకి పిచ్చిపట్టింది
### ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : సంజయ్ సింగ్



భారతీయ జనతా పార్టీ పై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి పిచ్చిపట్టిందని, ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదని ఫైరయ్యారు. 'మహిళా సమ్మాన్ యోజన' పథకం అమలులో లేదని, ఇకముందు కూడా అమలు చేయబోవడం లేదని ఢిల్లీకి చెందిన మహిళాశిశు సంక్షేమ శాఖ మంగళవారం ఒక పబ్లిక్ నోటీస్‌ను విడుదల చేసింది. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండటంతో సంజయ్ సింగ్ స్పందించారు. బీజేపీ ఒక అబద్ధాలకోరు పార్టీ అని, ఆ పార్టీ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆప్ నేత మండిపడ్డారు. బీజేపీ నేతల ఒత్తిడికి తలొగ్గి, ప్రభుత్వాన్ని బదనాం చేసేలా పబ్లిక్ నోటీస్ విడుదల చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను నమ్మబోరని చెప్పారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, బీజేపీ మాత్రం కేంద్రంలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'బీజేపీకి పిచ్చిపట్టింది. బీజేపీ నేతల మెదళ్లు పనిచేయడంలేదు. బీజేపీ నేతల ఒత్తడికి తలొగ్గి తప్పుడు పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా.. ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కేజ్రీవాల్ ఇచ్చిన హామీ మేరకు మహిళా సమ్మాన్ యోజన పథకం కూడా అమల్లోకి వస్తుంది. ఈ పథకం కేవలం హామీ కాదు. ఒక గ్యారంటీ' అని చెప్పారు.'భారతీయ ఝూటా పార్టీ (బీజేపీని ఉద్దేశించి) ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చింది. విదేశీ బ్యాంకుల్లో ఉన్న బ్లాక్ మనీని బయటికి తీసుకొస్తామని చెప్పింది. రెండు కోట్ల ఉద్యోగ నియామకాలు చేపడుతామని ప్రచారం చేసింది. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమచేస్తామని తెలిపింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా బీజేపీ నెరవేర్చలేదు. దేశాన్ని నాశనం చేశారు. పైగా వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తారు. వాళ్ల అబద్ధాలను జనం నమ్మే పరిస్థితిలో లేరు' అని సంజయ్ సింగ్ అన్నారు.

## అంతరిక్షంలో భారీ రిజర్వాయర్ గుర్తించిన జెట్ ప్రొపల్షన్ ల్యాబ్

అంతరిక్షంలో పెద్ద పరిమాణంలో ఉన్న రిజర్వాయర్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. దాని పరిమాణం భూమిపైనున్న మహాసముద్రాలకంటే 140 ట్రిలియన్ రెట్లు పెద్దగా ఉంటుంది. ఇది ఓ సూపర్ మాసివ్ బ్లాక్ హోల్‌కు దగ్గరలో ఉంది. మన సూర్యుడి కంటే దాదాపు 20 బిలియన్లు పెద్దది. కాలిఫోర్నియాలోని పసాదేనాలోని నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ లాబోరేటరీ శాస్త్రవేత్తల బృందం దాన్ని గురించింది. ప్రస్తుతం ఈ రిజర్వాయర్ భూమికి 12 బిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నది. విశ్వం ఆవిర్భవించిన కొద్ది కాలానికే ఇక్కడ నీరు ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. క్వాసర్ అనే బ్లాక్‌హోల్ చుట్టూ ఉన్నది. ఇది వేల ట్రిలియన్ సూర్యులకు సమానమైన శక్తిని విడుదల చేస్తుంది. ఇది విశ్వంలో ఇప్పటివరకు గుర్తించిన అతిపెద్ద నీటి రిజర్వాయర్ ఇదే. శాస్త్రవేత్తలు క్వాసార్ చుట్టూ ఉన్న వాతావరణంలో నీటి ఆవిరిని గుర్తించారు. ఆ ఆవిరి వందల కాంతి సంవత్సరాల వరకు విస్తరించి ఉంది. ఒక కాంతి సంవత్సరం ఆరు ట్రిలియన్ మైళ్లకు సమానం.



## ఆఫ్ఘనిస్థాన్‌పై
# పాక్ వైమానిక దాడులు
### 15 మంది మృత్యువాత

ఆఫ్ఘనిస్థాన్ పాక్టికా ప్రావిన్స్ బర్మల్ జిల్లాలో పాక్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మహిళలు, పిల్లలు సహా 15 మంది మరణించారు. ఈ నెల 24న రాత్రి సమయంలో పాక్ దాడులకు పాల్పడింది. ఏడు గ్రామాలు లక్ష్యంగా చేసుకొని దాడులు జరుపగా.. లామన్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. ఈ వైమానిక దాడిని పాకిస్తాన్ అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ.. ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ రహస్య స్థావరాలపై ఈ దాడి జరిగిందని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ దాడిలో మరణించిన వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం సమాచారం. ఈ దాడి బర్మల్‌లోని ముర్గ్ బజార్ గ్రామంలో భారీ విధ్వంసం సృష్టించింది. ఇది మానవతా సంక్షోభాన్ని మరింత పెంచింది. ఈ దాడిలో పెద్ద సంఖ్యలో పౌరులు గాయపడ్డారని, ఆ ప్రాంతంలో నష్టం వాటిల్లిందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఈ దాడులను తీవ్రంగా ఖండించింది. తమ భూమిని, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం చట్టబద్ధమైన హక్కు అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ దాడిలో వజీరిస్తానీ శరణార్థులు కూడా మరణించారని మంత్రిత్వ శాఖ తెలిపింది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత మధ్య దాడి జరిగింది. పాకిస్థాన్‌లో తాలిబాన్ ఉగ్రవాదుల ఉనికి నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్‌లో ఉగ్రవాదులకు తాలిబాన్ ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తున్నది.



ANN తెలుగు

# మహా పత్రిక

07

గురువారం, హైదరాబాద్ | 26-12-2024 | వ్యాపార వార్తలు | BUSINESS NEWS | WWW.MAHAADAILY.COM

## రూ.26,999కే ఐఫోన్ 15..

### ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!

ఐఫోన్.. ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128GB)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ (Flipkart) ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా iPhone 15 128GB ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది.ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.



## హోండా నయా ఎస్‌పీ 160

### ప్రారంభ ధర రూ.1.21 లక్షలు

**న్యూఢిల్లీ :** ద్విచక్ర వాహన సంస్థ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి నయా బైకు 'ఎస్‌పీ160'ని పరిచయం చేసింది. హై-టెక్ ఫీచర్‌తోపాటు అధిక పనితీరుతో రూపొందించిన ఈ బైకు కస్టమర్లకు నూతన రైడింగ్ అనుభవం కల్పించేవిధంగా తీర్చిదిద్దినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. రెండు రకాల్లో లభించనున్న ఈ హోండా ఎస్‌పీ 160 మాడల్ సింగిల్ డిస్క్ ధర రూ. 1,21,951 కాగా, డబుల్ డిస్క్ ధర రూ. 1,27,956గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ త్సుత్సుము ఒటాని మాట్లాడుతూ..కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా ఈ నూతన ఎస్‌పీ160ని రూపొందించినట్లు, బ్లూటూత్ కనెక్ట్‌తో టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఉండటంతో నావిగేషన్ ఆధారంగా తాము వెళ్లాలనుకున్న చోటికి సులభంగా చేరుకోవచ్చునన్నారు.



## సీసీప ఆమోదం పొందిన ఎంఐసి ఎలక్ట్రానిక్స్

### జీపీఎస్ ఆధారిత పబ్లిక్ అడ్రస్ & ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్

**హైదరాబాద్, మహా :** ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఎస్ఇ: 532850, ఎన్ఎస్ఇ) గ్లోబల్ లీడర్‌గా గుర్తింపు పొందిన ఈ సంస్థ, జీపీఎస్ ఆధారిత పబ్లిక్ అడ్రస్ & ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఎల్ఈడీ డెస్టినేషన్ బోర్డ్స్‌కు సంబంధించిన సామర్థ్యం మరియు సామర్థ్య అంచనా (సిసిఏ) ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ఈ వ్యవస్థలను ఏసీ మరియు నాన్‌ఏసీ రైల్వే కోచ్‌లలో ఉపయోగించేందుకు అనుమతి లభించింది. గతంలో, ఈ కంపెనీ సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. క్యూ1ఎఫ్25లో రూ. 1,071.46 లక్షలుగా ఉన్న ఆదాయం క్యూ2ఎఫ్25లో రూ. 2,745.67 లక్షలకు పెరిగింది (156.26% వృద్ధి). ఎబిటా 37.56% పెరిగి రూ. 281.24 లక్షల నుండి రూ. 386.86 లక్షలకు చేరుకుంది. పిఏటి 8.18% వృద్ధితో రూ. 196.52 లక్షల నుండి రూ. 212.59 లక్షలకు పెరిగింది. ఈ మధ్యే సంస్థ "మిక్ డిజిటల్ ఇండియా లిమిటెడ్" అనే కొత్త అనుబంధ సంస్థను స్థాపించింది. ఈ అనుబంధం స్మార్ట్ మీటర్లు, డిజిటల్ మీటర్లు, రూఫ్ మౌంటెడ్ ఏసీ ప్యాకేజీ యూనిట్లు, మినీ కంప్యూటర్లు, మరియు మైక్రోప్రోసెసర్ ఆధారిత వ్యవస్థల తయారీలో నిమగ్నమవుతుంది. ఇతర ముఖ్యాంశాలలో, నాన్ ఎగ్జిక్యూటివ్ స్వతంత్ర డైరెక్టర్‌గా శ్రీ పెనుమాక వెంకట రమేష్ నియామకం బోర్డు ద్వారా ఆమోదం పొందింది. ఆయనకు నాలుగు దశాబ్దాలకుపైగా పరిపాలనా అనుభవం ఉంది.ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్, అధునాతన ఎల్ఈడీ డిస్ప్లేలు, టెలికం సాఫ్ట్‌వేర్, మరియు కమ్యూనికేషన్ ఉత్పత్తుల అభివృద్ధిలో ప్రపంచ స్థాయి మార్గదర్శకంగా ఉంది.




## పైసాలో డిజిటల్ లిమిటెడ్ బోర్డు నిధుల సమీకరణకు ఆమోదం

PAISALO
EASY LOAN आसान लोन

**హైదరాబాద్, మాహా:** పైసాలో డిజిటల్ లిమిటెడ్ (బిఎస్ఈ: 532900, ఎన్ఎస్ఈ: పైసాలో), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నమోదైన, డిపాజిట్ స్వీకరించని ఎన్బీఎఫ్‌సీ, తన బోర్డు ద్వారా రూ. 258.16 కోట్ల నిధులను ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ఈ ఇష్యూ ప్రకారం ప్రతి వారెంట్ ధర రూ. 58.20 ఉండగా, నాన్‌ప్రొమోటర్ గ్రూప్ సంస్థలకు ఈ అనుమతి ఉంది. గతంలో, కంపెనీ ఐడీబీఐ బ్యాంక్‌కు ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 29.20 కోట్ల విలువైన 600 కమర్షియల్ పేపర్లను కేటాయించినట్లు ప్రకటించింది. అలాగే, తొలి విడతగా 50 మిలియన్ డాలర్ల ఫారిన్ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్లను (ఎఫ్) విజయవంతంగా సమీకరించింది. ఈ బాండ్లు 7.5% సురక్షితమైన వడ్డీ రేటుతో 2029 నాటికి చెల్లుబాటు అవుతాయి. పైసాలో డిజిటల్ లిమిటెడ్ దేశంలోని పేద, బ్యాంకింగ్ సేవల నుండి వెనుకబడిన ప్రజలకు అందుబాటు అవకాశాలను కల్పించడంలో ముందంజలో ఉంది. ఈ సమీకరించిన నిధులు సంస్థ యొక్క విజన్‌ను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సెప్టెంబర్ 30, 2024 నాటికి ఏయుఎం రూ. 45,352 మిలియన్లుగా 19% వృద్ధిని నమోదు చేసింది. ఆదాయం 33% పెరిగి రూ. 3736 మిలియన్లకు చేరుకుంది. నికర లాభం 6% పెరిగి రూ. 914 మిలియన్లుగా ఉంది.

# క్రీడా వార్తలు | SPORTS NEWS

## బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా రోహిత్ శర్మ..!

**మెల్‌బోర్న్:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ.. మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో.. రెండు, మూడవ టెస్టుల్లో అతను లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసిన విషయం తెలిసిందే. మెల్‌బోర్న్ టెస్టులో కేఎల్ రాహుల్ మూడవ నెంబర్‌లో బ్యాటింగ్ చేసే ఛాన్సు ఉన్నట్లు ఓ మీడియా రిపోర్టు ద్వారా తెలిసింది. కానీ శుభమన్ గిల్‌కు చెందిన బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎటువంటి ప్రకటన ఇంకా రాలేదు. ఈ మ్యాచ్‌కు ఇద్దరు స్పిన్నర్లను దించాలని ఇండియా భావిస్తున్నది. రవీంద్ర జడేజాతో పాటు వాషింగ్టన్ సుందర్ కూడా ఆడే అవకాశం ఉన్నది. ఒకవేళ సుందర్ ప్లేస్ కన్ఫర్మ్ అయితే, అప్పుడు నితీశ్ రెడ్డికి మొండి చెయ్యి చూపాల్సి వస్తుంది. మరో వైపు ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ అరుదైన రికార్డుకు దగ్గరలో ఉన్నారు. మరో అయిదు వికెట్లు తీస్తే, అతను అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడు వందల వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ల జాబితాలో చేరుతాడు. షేన్ వార్న్ 1001, గ్లెన్ మెక్‌గ్రాగ్ 949, బ్రెట్ లీ 718 వికెట్లు తీసుకున్నారు. 284 అంతర్జాతీయ మ్యాచుల్లో స్టార్క్ మొత్తం 695 వికెట్లు తీసుకున్నాడు.





## నేటి నుంచి భారత్- ఆస్ట్రేలియా నాలుగో టెస్ట్..

### మెల్‌బోర్న్ గ్రౌండ్ పిచ్ రిపోర్ట్ ఇదే..!

బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా నేటి నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య నాలుగో టెస్ట్ మొదలవనున్నది. మెల్బ్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మ్యాచ్‌లో నెగ్గి.. సిరీస్‌లో పైచేయి సాధించాలని ఇరుజట్లు భావిస్తున్నాయి. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఇరుజట్లు చెరో మ్యాచ్‌లో నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. పెర్త్ టెస్ట్‌లో భారీ విజయం సాధించిన టీమిండియా అడిలైడ్‌లో జరిగిన టెస్ట్‌లో బోల్తాపడింది. వర్షం కారణంగా గబ్బా టెస్ట్ డ్రాగా ముగియడంతో తృటిలో ఓటమి నుంచి బయపడింది. ఎంసీజీలో జరిగిన చివరి మూడు టెస్టుల్లో భారత్ రెండుసార్లు గెలువగా.. మరో మ్యాచ్‌ను డ్రాగా చేసుకుంది. అచ్చొచ్చిన ఎంసీజీలో వరుసగా నాలుగో సారి ఆతిథ్య జట్టును మట్టికరిపించాలని టీమిండియా భావిస్తున్నారు. నాలుగో టెస్ట్‌కు మెల్‌బోర్న్ గ్రౌండ్ పిచ్ విషయానికి వస్తే.. పిచ్‌పై గడ్డి బాగానే ఉంది. కొత్త బంతితో బౌలర్లు చూపే అవకాశం ఉంటుంది. అదనపు బౌన్స్‌తో పాటు సీమ్‌ను రాబట్టొచ్చు. బ్యాటర్లు కుదురుకుంటే మాత్రం భారీగా పరుగులు తీయొచ్చు. టాస్ కీలకంగా మారే అవకాశం ఉంటుందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. ఎంసీజీ టెస్టుల్లో సగటు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 307. తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు ఇప్పటి వరకు 117 మ్యాచుల్లో 57 సార్లు గెలిచాయి. టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఎంసీజీలో మంచి రికార్డు ఉన్నది. ఇక్కడ ఆడిన రెండుటెస్టుల్లో 15 వికెట్లు పడగొట్టాడు.

మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఇప్పటి వరకు 117 మ్యాచులు జరిగాయి. ఇందులో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 57 సార్లు గెలిచింది. మొదట బౌలింగ్ చేసిన జట్టు 42 విజయాలు సాధించాయి. ఈ స్టేడియంలో తొలి ఇన్నింగ్స్ సగటు 307. సెకండ్ ఇన్నింగ్స్ సగటు 312. థర్డ్ ఇన్నింగ్స్ సగటు 252 కాగా.. ఫోర్త్ ఇన్నింగ్స్ సగటు 172గా ఉనమోదైంది. ఈ స్టేడియంలో ఆస్ట్రేలియా పాకిస్థాన్‌పై 8 వికెట్ల నష్టానికి 624 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. అత్యల్ప స్కోరు 1932లో దక్షిణాఫ్రికా 36 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

**నాలుగో టెస్టుకు భారత జట్టు (అంచనా)**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీశ్ రెడ్డి, రవీంద్ర జడేజా, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

**ఆస్ట్రేలియా జట్టు**

ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మార్నస్ లాబుస్‌చగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్.

## ఈ ఏడాది అత్యధిక ట్యాక్స్ పే చేసిన క్రికెటర్ ఎవరో తెలుసా..?



ప్రపంచ వ్యాప్తంగా ఈ ఆటకు ఉన్న క్రేజ్ మరే ఇతక క్రీడకూ లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రికెటర్లను అభిమానులు దేవుళ్లలా పూజిస్తుంటారు. వాళ్లకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ సినీ తారలకు కూడా ఉండదు. క్రికెటర్లు కూడా ఈ ఆట ద్వారా బాగానే సంపాదిస్తుంటారు. తమ ఆటతీరుతోపాటు ఇతర మార్గాల ద్వారా రూ.కోట్లు అర్జిస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే ఆదాయపన్ను కూడా కడుతుంటారు. ఇలా ఈ ఏడాది అత్యధికంగా ట్యాక్స్ పే చేసిన క్రికెటర్ ఎవరో మీకు తెలుసా..? ఎవరో కాదండీ మన విరాట్ కోహ్లీనే. ఈ ఏడాది ఆయన ఏకంగా రూ.కోట్ల రూపాయలను ఆదాయపన్ను శాఖకు కట్టారు.

రన్ మెషీన్‌గా పేరుగాంచిన విరాట్ కోహ్లీ (Virat Kohli) గురించి తెలియని వారు ఉండరు. తన ఆట తీరుతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు. టీమిండియా (Team India)లో టాప్ బ్యాటర్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది కింగ్ కోహ్లీనే. కేవలం ఆట పరంగానే కాదు సంపాదనలోనూ అతను కింగే. క్రికెట్ ద్వారానే కాకుండా యాడ్స్, ఇతర బిజినెస్‌ల ద్వారా కోహ్లీ రూ.వందల కోట్లు సంపాదిస్తున్నాడు. అయితే, సంపాదనకు తగ్గట్టు ట్యాక్స్ పే చేస్తున్న క్రికెటర్లలోనూ కోహ్లీ ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నాడు.

202324 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా పన్ను చెల్లించిన క్రికెటర్‌లలో విరాట్ కోహ్లీ తొలి స్థానంలో నిలిచాడు. కోహ్లీ ఏకంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించాడు. ట్యాక్స్ రేట్ల ప్రకారం చూస్తే ఆయన ఆదాయం ఆ ఒక్క ఏడాదిలో ఏకంగా రూ.200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక కోహ్లీ తర్వాత మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ (MS Dhoni) రూ.38 కోట్లతో రెండో స్థానంలో నిలిచారు. సచిన్ టెండూల్కర్ రూ.28 కోట్లు, సౌరభ్ గంగూలీ రూ.23 కోట్లు, భారత జట్టు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య రూ.13 కోట్లు, రిషభ్ పంత్ రూ.10 కోట్లు, అజింక్య రహానే రూ.8 కోట్లు, బుమ్రా రూ.7 కోట్లు, శిఖర్ ధావన్ రూ.6 కోట్లు, కేఎల్ రాహుల్ రూ.5 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు.



## ఆ ప్రయాణమే మమ్మల్ని దగ్గర చేసింది

### దత్త సాయితో తన ప్రేమ కథను బయటపెట్టిన సింధు

భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అయితే, వెంకట దత్త సాయితో తన లవ్ స్టోరీ గురించి సింధు తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. ఓ విమాన ప్రయాణం తమని కలిపిందని చెప్పుకొచ్చింది. '2022 అక్టోబర్‌లో మేమిద్దరం ఒకే విమానంలో ప్రయాణించాం. ఆ ప్రయాణంతో అంతా మారిపోయింది. ఆ జర్నీ మమ్మల్ని మరింత దగ్గర చేసింది.





## స్టైలిష్‌గా చిరంజీవి కొత్త లుక్.. స్పెషల్ ఏంటో మరి..?

క్లాస్, మాస్, యాక్షన్, కామెడీ, డ్యాన్స్.. ఇలా ఏ జోనర్‌లోనైనా ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే చిరంజీవి తర్వాతే ఎవరైనా అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చి మెగాస్టార్‌గా సక్సెస్‌ఫుల్ జర్నీని కొనసాగిస్తున్నాడు చిరు. గతేడాది చిరంజీవి టైటిల్ రోల్‌లో నటించిన భోళా శంకర్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. తాజాగా చిరు స్టైలిష్ లుక్‌తో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చాడు. చిరంజీవి బ్లాక్ గాగుల్స్ పెట్టుకుని గ్రీనరీలో మెస్మరైజింగ్ మ్యానరిజంతో ఫొటోలు దిగాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏజ్ అనేది కేవలం ఓ నంబర్ మాత్రమేనంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెబుతూ.. యంగ్ హీరోలకు పోటీనిచ్చేందుకు రెడీ అంటున్నాడు చిరు . ఇంతకీ చిరంజీవి సర్‌ప్రైజ్ లుక్‌లో కనిపించడం వెనుక స్పెషలేమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు, సినీ జనాలు. విశ్వంభర చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమాకు సంతకం చేశాడు చిరు.



## అల్లు అర్జున్ వివాదం ఎఫెక్ట్..
## మా సభ్యులకు సూచనలు చేసిన మంచు విష్ణు

హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లు అర్జున్ అంశాలు ఇప్పుడు సినీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటనల తర్వాత సినిమా వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ నేపథ్యంలో తెలంగాణలో సినీ పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యులకు అధ్యక్షుడు మంచు విష్ణు కీలక సూచనలు చేశారు.

ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎదిగిందని మా అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్నిహిత్య సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు. గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎంతో ఎగిందని చెప్పారు. హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమ స్థిరపడటానికి అప్పటి సీఎం చెన్నారెడ్డి అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఈ విధంగా, ప్రతి ప్రభుత్వంతో మన పరిశ్రమకు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు.

ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించవద్దని మా సభ్యులను మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద అంశాల్లో పక్షాలు తీసుకోవద్దని సూచించారు. కొన్ని సమస్యలు వ్యక్తిగతమైనవని, మరికొన్ని విషాదకరమైనవని చెప్పారు. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, సంబంధిత వ్యక్తులకు మరింత నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో మనకు సహనం, సానుభూతి, ఐకమత్యం అవసరమని అన్నారు. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఓ పెద్ద కుటుంబమనే సంగతి గుర్తుంచుకుందామన్నారు. ఏ సమస్యలు వచ్చినా, మనమంతా కలిసి ఎదుర్కొందామని చెప్పారు.

## నేను రాత్రంతా తాగేవాడిని..
## తన వ్యసనాల గురించి అమీర్‌ఖాన్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమీర్ ఖాన్. ప్రస్తుతం నిర్మాతగా, యాక్టర్‌గా బిజీగా ఉన్న అమీర్ ఖాన్ హీరోగా సితారే జమీన్ పర్ చేస్తున్నాడు. తాజాగా తన వ్యసనాల గురించి షాకింగ్ విషయాలు బయటపెట్టాడు అమీర్ ఖాన్. తన కెరీర్‌లో ఒక్కోసారి రాత్రంతా తాగేవాడినన్నాడు. బీటౌన్ మిస్టర్ పర్‌ఫెక్ట్ బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ.. అమీర్‌ఖాన్ తనకు తాను అంతర్గతంగా చాలా సమస్యలతో పోరాడాల్సి వచ్చిందంటూ చెప్పుకొచ్చాడు. ఓ చిట్‌చాట్‌లో దీని గురించి అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. నేను మద్యానికి బానిసను. అంతేకాదు నేను రాత్రంతా తాగిన సందర్భాలు ఉన్నాయి. నా వ్యక్తిగత ఆరోగ్యం, శ్రేయస్సుతో సంబంధం లేకుండా స్మోక్ చేసేవాడిని. ఈ అలవాట్లు నా జీవితానికి, నా కెరీర్‌కు కూడా హానికరమని నాకు బాగా తెలుసు, కానీ నేను మాత్రం వాటిని అంతం చేయలేకపోయాను. ఈ క్రమంలో నేను సినిమాను ఎక్కువగా ప్రేమించడం మొదలుపెట్టాను. అదే నా జీవితాన్ని మార్చింది. సినిమా పట్ల నాకున్న ప్రేమ నా వ్యసనాలకు చెక్ పెట్టేలా చేసింది. అలా చివరికి నా అలవాట్లను వదిలిపెట్టానంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్.



## బాలకృష్ణ డాకు మహారాజ్ టీం ఇదే

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ క్రిస్మస్ కానుకగా స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాలోని లీడ్ క్యారెక్టర్లను పరిచయం చేశాడు. బాలకృష్ణ ఓ వైపు గండ్రగొడ్డలి చేతబట్టి కనిపిస్తుండగా.. మరోవైపు ఊర్వశి రౌటేలా పిస్తోల్ పట్టుకుంది. బాబీడియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధాశ్రీనాథ్ పాత్రలు ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చేశాడు. తాజా లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన హై ఎనర్జిటిక్ FIERCE Track నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న Texas Trust CU Theatreలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనుంది.



## ఒకప్పుడు నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్..
### ఇప్పుడు టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ రొమాంటిక్ హీరోయిన్..

సోషల్ మీడియాలో సినీతారలు చాలా యాక్టివ్ గా ఉంటారన్న సంగతి తెలిసిందే. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఫోటో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో తెలుసా..? ఆమె మరెవరో కాదు.. క్రేజీ హీరోయిన్ మీనాక్షి చౌదరి. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమై ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ హిట్ 2 సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. హిట్ 2 సూపర్ హిట్ కావడంతో మీనాక్షికి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆ వెంటనే మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమాతో అలరించిన మీనాక్షి.. లక్కీ భాస్కర్, మట్కా వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం వెంకటేశ్ జోడిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ సంక్రాంతికి విడుదల కానుంది. అలాగే తెలుగులో మరికొన్ని చిత్రాల్లో నటిస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మీనాక్షి చౌదరి 2018లో ఫెమినా మిస్ ఇండియా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్. అలాగే మీనాక్షి రాష్ట్రాస్థాయిలో టెన్నిస్ ప్లేయర్. కాలేజీ రోజుల్లో ఆమె ఎక్కువగా స్పోర్ట్స్ లో పాల్గొనేదట.



## 9 సినిమాలు ప్లాప్.. అయినా
## రూ.900 కోట్ల సినిమా రిజెక్ట్ చేసిన హీరోయిన్

సినీరంగంలో నటీనటులుగా గుర్తింపు రావాలంటే ఎన్నో కష్టాలను ఎదుర్కొవాల్సి ఉంటుంది. అలాగే వచ్చిన స్టార్ డమ్ కాపాడుకోవడం కూడా కష్టమే. వరుసగా హిట్స్ అందుకుంటూ ఫుల్ ఫాంలో దూసుకుపోతున్న తారల కెరీర్‌లో కొన్ని ప్లాప్ సినిమాలు సైతం వస్తుంటాయి. అలాంటి సమయంలో కొందరు స్టార్స్ చేసే చిన్న పొరపాట్ల కారణంగా సినిమాలకు పూర్తిగా దూరమవుతుంటారు. కానీ కొందరు వరుసగా ప్లాప్ ఖాతాలో వేసుకున్నప్పటికీ ఇండస్ట్రీలో వారి డిమాండ్ ఏమాత్రం తగ్గదు.

అలాంటి వారిలో ఈ హీరోయిన్ ఒకరు. వరుసగా 9 సినిమాలు ప్లాప్ అయ్యాయి. అయినప్పటికీ ఆమెకు రూ.900 కోట్ల భారీ బడ్జెట్ సినిమాలో ఆఫర్ వచ్చింది. కానీ ఆ సినిమా ఛాన్స్ రిజెక్ట్ చేసింది. ఇంతకీ ఆ అమ్మడు ఎవరో తెలుసా.. తనే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ పరిణితి చోప్రా. వరుస వైఫల్యాలను ఎదుర్కొన్నప్పటికీ ఆమె టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది.
ఇండస్ట్రీలో తనదైన నటనతో తన ఉనికిని కొనసాగిస్తుంది. 2011లో లేడీస్ వర్సెస్ రికీ బహ్లా మూవీతో వెండితెరకు పరిచయమైంది. మొదటి సినిమాకే ఫిల్మ్ ఫేర్ అవార్డ్ గెలుచుకుంది. ఆ తర్వాత షాక్‌జాదే (2012), శుద్ధ్ దేశీ రొమాన్స్ (2013),హసీ తో ఫాసీ (2014) వంటి హిట్ చిత్రాల్లో నటించింది. కానీ ఆ తర్వాత ఆమె కెరీర్ లో దావత్-ఎ-ఇష్క్ (2014), కిల్ దిల్ (2014), మేరీ ప్యారీ బిందు (2017), నమస్తే ఇంగ్లాండ్ (2018) సినిమాలు వరుసగా ప్లాప్ అయ్యాయి. చాలా కాలం వరుస ప్లాప్ సినిమాల్లో నటించిన పరిణిది ఈ ఏడాది సాలిడ్ కంబ్యాక్ ఇచ్చింది. ఆమె సింగర్ దిల్జిత్ దోసాంజ్ తో కలిసి నటించిన చమ్కిలా మూవీ సూపర్ హిట్ అయ్యింది. ఇందులో పరణితి నటనకు మంచి మార్కులు కొట్టేసింది. గతేడాది సెప్టెంబర్ 24న ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దాను వివాహం చేసుకుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

ANN తెలుగు
మహా పత్రిక 09
గురువారం, హైదరాబాద్ | 26-12-2024 | జిల్లా వార్తలు | DISTRICT NEWS
WWW.MAHAADAILY.COM





## ములుగులో భారీ వర్షం
# తడిసిన ధాన్యం

ములుగు, మహా: ములుగులో బుధవారం ఉదయం నుంచి కురిసిన భారీ వర్షా నికి కల్లాల్లో ఆరబోసుకున్న వరిధాన్యం తడిసింది. పలువురు రైతులు ధాన్యం బస్తాలపై పరదాలు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. ములుగులోని తంగేడు స్టేడియంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగులు కేంద్రంలో ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షా నికి తడవడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. తేమశాతం కోసం ఆరబోసుకుంటున్న రైతులను అకాల వర్షం ఆగం చేసింది. వర్షంలో సైతం ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. ఆరబోసుకున్న రాసుల చుట్టూ నీళ్లు చేరకుండా కాలువలు తీశారు. అధికారులు రైతులకు నష్టం కలుగకుండా కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మల్లంపల్లి వాసులు



**ములుగు, మహా:** ములుగు మండలంలో అంతర్భాగంగా ఉన్న మల్లంపల్లి వాసుల చిరకాల కోరిక అయిన మండల ఏర్పాటు నెరవేర్చడంతో రాష్ట్ర మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన మండల సాధన సమితి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిసి మంత్రికి జ్ఞాపికను అందజేశారు. మల్లంపల్లిలో త్వరలో ప్రభుత్వ పాలనపరమైన కార్యాలయాలు ఏర్పడబోతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బైక్ డివైడర్ ను ఢీకొని
# యువకుని మృతి

**నిర్మల్, మహా:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కైలాస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ వద్ద భైంసా నిర్మల్ జాతీయ రహదారిపై బుధవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్ ను ఢీకొని యువకుడు మృతిచెందాడు. భైంసా పట్టణంలోని సిద్దార్థ్ నగర్ కాలనీకి చెందిన దగ్గే అముల్(25) మెస్త్రీ పనిచేస్తూ పిప్రి కాలనీలో అద్దెకు నివాసం ఉండేవాడు. పనినిమిత్తం బస్టాండ్ వైపు వెళ్తుండగా ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బైక్ అదుపు తప్పి డివైడర్ కు ఉన్న ఇనుప రాడ్డుకు అముల్ తల బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు
# రివార్డు అందజేసిన ఎస్పీ శబరీష్

**ములుగు, మహా:** నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సభ్యురాలు స్వర్ణక్క ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ శబరీష్ అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లా కలిమెల మండలం పొట్టేరు గ్రామానికి చెందిన అలువ స్వర్ణ అలియాస్ స్వర్ణక్క 2000ల సంవత్సరంలో కలిమెల ఏరియా కమాండర్ రామన్న ప్రోత్సాహంతో మావోయిస్టు పార్టీలో చేరారు. నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు చట్టిరాజా పాపయ్య ప్రొటెక్షన్ టీంలో చేరి మూడేళ్లుగా సభ్యురాలిగా, అనంతరం మరో ఐదేళ్లు జంపన్నకు ప్రొటెక్షన్ టీం సభ్యురాలిగా పనిచేశారు. 2005లో రాంపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొని తప్పించుకున్నట్లు ఎస్పీ వివరించారు. 2006లో వాజేడు మండలం కొంగాలకు చెందిన కురుసం సాయన్న, అలియాస్ జగత్ ను పెళ్లి చేసుకుంది. 2008లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందిన స్వర్ణక్క హరిభూషన్, రామన్నలకు ప్రొటెక్షన్ గా పనిచేశారు. 2017లో



నేషనల్ పార్క్ ఏరియా కమిటీ కార్యదర్శిగా ఉన్న తన భర్త జగత్ గుండం ఎదురుకాల్పుల్లో మృతిచెందగా కుంగిపోయిన స్వర్ణక్క ఆరోగ్యం క్షీణించింది. కాగా, మావోయిస్టు పార్టీ మనుగడసాగించే అవకాశం లేదని భావించిన అలువ స్వర్ణ, అలియాస్ స్వర్ణక్క కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయింది. కాగా, ఎస్పీ శబరీష్ రివార్డ్ అందజేశారు. మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి ప్రభుత్వ పునరావాసం కల్పిస్తుందని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, ఇన్చార్జి ఓఎస్డీ ఎన్.రవీందర్, సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు
## చర్చీలలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు



**ఆదిలాబాద్, మహా:** క్రైస్తవులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకునే క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి నుండే ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని చర్చీలన్నీ విద్యుద్దీపాలంకరణలతో వెలిగిపోయాయి. పట్టణంలోని తెలంగాణ కూడలీలో గల రోమన్ క్యాథలిక్ చర్చి, రవీంద్రనగర్‌లోని సీఎస్ఐ చర్చి, ఖానాపూర్‌లోని ఇండియన్ మిషన్ చర్చి, సుందరయ్యనగర్‌లోని మోరియా చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. ఆయా చర్చిల్లో అర్థరాత్రి దాటక కేక్‌లు కట్ చేసి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు జీవితంలోని కీలక ఘట్టాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన సెట్టింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యేసు క్రీస్తు జననంతో అర్థరాత్రి నుండి ప్రారంభమైన వేడుకలను పురస్కరించుకుని సామూహిక ప్రార్థనలు చేయడంతోపాటు బైబిల్ గురించిన ప్రవచనాలు, క్రిస్మస్ పర్వదిన ప్రాముఖ్యతను పాస్టర్లు వివరించారు.

## మాజీ ప్రధాని అటల్ జీ గొప్ప దార్శనికుడు
## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం




**ములుగు, మహా:** మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి గొప్ప దార్శనికుడని, అణుపరీక్షలు చేసి భారత సత్తాను చాటిన మహనీయుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం కొనియాడారు. బుధవారం అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ములుగులోని గాంధీ చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా కనెక్ట్ ఇండియా, జాతీ, గ్రామీణ రహదారులు, టెలికాం, మౌళిక వసతులు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా దిశానిర్దేశ్యం చేశారన్నారు. దేశభక్తి, కవితా చతురతతో రాజకీయ నేతగా అన్ని పార్టీలను ఆకట్టుకున్నారన్నారు. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేశారన్నారు. బీజేపీ ని 2 సీట్ల నుంచి ప్రభుత్వ ఏర్పాటు వరకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ సుప్రియ, ఎస్టీ మోర్చ రాష్ట ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, క్రియాశీల ప్రముఖ్ భూక్యా జవహర్ లాల్, కోశాధికారి గంగిశెట్టి రాజ్, ప్రచార కార్యదర్శి దొంతిరెడ్డి రవిరెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు గాదం కుమార్, ప్రధాన కార్యదర్శి బైకాని మహేందర్, రెడ్డి శ్రీనివాస్, భూక్యా సమ్మయ్య, హేమాద్రి, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో నియోజకవర్గాన్ని
# సస్యశ్యామలం చేస్తాం

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క.. జంగాలపల్లి, బంజరు చెరువుల్లోకి నీటివిడుదల

**ములుగు, మహా :** ములుగు నియోజకవర్గాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తామని, రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు పంపు హౌస్ నుంచి జంగాలపల్లి, బంజరుచెరువులకు గోదావరి జలాలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలన ములుగు నియోజక వర్గానికి చుక్క నీరు కూడా ఇవ్వకుండా సిద్దిపేట, సిరిసిల్లలకు నీళ్లను తరలించుకుపోయారని విమర్శించారు. రాబోవు రోజుల్లో పంపు హౌస్ నుంచి కొత్తగూడ, గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి రైతాంగాన్ని ఆదుకుంటామని పేర్కొన్నారు. రెండు పంటలకు నీళ్లు అందిస్తామని, త్వరలోనే కాశిందేవిపేట మీదుగా కెనాల్ ద్వారా లక్నవరంకు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**800ల ఏళ్ల చరిత్ర ఉట్టిపడేలా మేడారంలో పనులు : మంత్రి సీతక్క**

తెలంగాణ వీరవనితలు, ఆదివాసీల ఇలవేల్పులు సమ్మక్క సారలమ్మల 800ల ఏళ్ల చరిత్ర ఉట్టిపడేలా మేడారంలో పనులు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సం



క్షేమశాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తాడ్వాయి మండలంలోని మేడారంలో క్యూ లైన్లపై షెడ్డు నిర్మాణ పనులకు రూ.3.8కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేశారు. అనంతరం మినీమేడారం జాతరను పురస్కరించుకొని పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. రాబోయే పెద్దజాతరను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సమ్మక్క-సారలమ్మల జాతర గొప్పతనాన్ని కాపాడుకోవాలన్నారు. మేడారం ప్రజలు పరిసరాల చుట్టూ మొక్కలు నాటాలి, జాతర విజయవంతంలో పూజారులు, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. మేడారం వచ్చి పోయే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, రూ.2.80లక్షలతో వీవీఐపీ దారికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నామని, జంపన్న వాగు నుంచి గద్దెల వరకు రోడ్డు వెడల్పుచేసి సెంటర్ లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం జాతరకు యూనోస్కో గుర్తింపు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామస్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

ములుగు జిల్లా కేంద్రంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. స్థానిక చర్చిలో క్రిస్టియన్లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషంగా కలిసిమెలిసి జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పిల్లపాపలతో, పాడి పశువులతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, చర్చి పాస్టర్ మాట్ల సంతప్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమీపంలో
## వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**మహా, ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటు సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తు తెలియని వ్యక్తి ఒంటికి నిప్పంటించుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. తీవ్ర గాయాలైన అతడిని స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలం వద్ద పోలీసులు పెట్రోల్‌ను గుర్తించారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని బాగ్‌పట్‌కు చెందిన జితేంద్ర అనే వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆత్మహత్యకు ఎందుకు ప్రయత్నించాడనే వివరాలు మాత్రం ఇంకా తెలియలేదు. సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు, ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదిలాబాద్ చేరుకున్న అయోధ్య
# శ్రీ రాముని స్వర్ణ పాదుకలు

- పట్టణంలో పల్లకి శోభాయాత్ర
- పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**ఆదిలాబాద్, మహా:** లోక కళ్యాణార్థం హైదరాబాద్ భాగ్యనగరం నుంచి బయలుదేరిన అయోధ్య శ్రీరాముని స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర నిర్మల్ జిల్లా నుండి మంగళవారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకుంది. రామ రాజ్యం ఫౌండేషన్, రామరాజ్యం సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పల్లకి పాదయాత్ర హైదరాబాద్‌లో ఈ నెల 17న ప్రారంభమైంది. ఇక్కడ హిందూ, ధార్మిక సంఘాల ప్రతినిధులు, భక్తులు అపూర్వ స్వాగతం పలికారు. భవ్య రాముడి పాదుకలను ఓల్డ్ హౌసింగ్ బోర్డులోని శ్రీసరస్వతి శిశు మందిరం పాఠశాల పక్కన గల మాధవ సేవ భవనానికి తీసుకెళ్లారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించగా.. పట్టణ ప్రముఖులు, అధికారులు, భక్తులు తరలివచ్చి స్వర్ణ పాదుకలను దర్శించుకుని మహాదానందం పొందారు. ఆ తర్వాత అక్కడి నుండి శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంకు చేరుకున్న పల్లకి పాదయాత్రకు మఠాధిపతి యోగానంద సరస్వతి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.అనంతరం తిరిగి డైట్ మైదానంలో జరుగుతున్న అయుత చండీ యాగశాల వద్దకు శోభాయాత్రగా తీసుకెళ్లారు. అక్కడ భక్తుల సందర్శనార్థం ఉంచి తర్వాత అయోధ్యకు సాగనంపారు. ఈ ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. స్వామివారి పాదుకలను దర్శించుకున్న పలువురు భక్తులు తన్మయత్వం చెందారు.

## ఆదర్శప్రాయులు
## అటల్ బిహారీ

**మంచిర్యాల, మహా:** అందరికీ ఆదర్శప్రాయులు అటల్ బిహారీ వాజ్ పేయి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. బుధవారం కన్నెపల్లి మండలంలోని జంకాపూర్ గ్రామంలో వాజ్ పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాజపేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, అశోక్ రావు, శశి కుమార్, వెంకటేష్, నర్సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగానదిలో అండర్‌వాటర్ డ్రోన్

### మహా కుంభమేళా కోసం కొత్త టెక్నాలజీ ■ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు

**మహా, ఉత్తరప్రదేశ్:** మహా కుంభమేళా కోసం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈక్రమంలో గంగానదిలో అండర్‌వాటర్ డ్రోన్‌ను అధికారులు పరీక్షించారు. ''మహాకుంభ్‌ను విజయవంతం చేసేందుకు యూపీ ప్రభుత్వం కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తోంది. తొలిసారిగా అండర్‌వాటర్‌డ్రోన్‌ను పరీక్షించాం. ఇది నీటి అడుగున ఉన్న వస్తువులను గుర్తించగలదు. ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే డైవర్ల సాయంతో ఆ ప్రాంతానికి చేరుకోవడానికి వీలుకలుగుతుంది'' అని అధికారులు మీడియాకు వెల్లడించారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా కొనసాగనుంది. ప్రతి 12 సంవత్సరాలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది యాత్రికులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. ఈసారి దాదాపు 45కోట్ల మంది యాత్రికులు, సాధువులు, సన్యాసులు, పర్యటకులు రానున్నట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ''దీనిని స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, సురక్షిత, డిజిటల్ కార్యక్రమంగా మార్చేందుకు యూపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. గతంలో కంటే అద్భుతంగా జరుగుతుంది'' అని యూపీ జల్‌శక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ ఇటీవల వెల్లడించారు.

